# తొలి అక్షరం

చైర్మెన్ & చీఫ్ ఎడిటర్ పస్తం సైదులు

తెలుగు దిన పత్రిక

ఎడిటర్: పి.సైదులు, సంపుటి : 01 సంచిక - 320 పేజీలు - 6 గురువారం 10 అక్టోబర్ 2024


## తెలంగాణ భవన్‌లో ఘనంగా బతుకమ్మ సంబరాలు

**తొలి అక్షరం/న్యూఢిల్లీ,అక్టోబర్ 9:** ఢిల్లీలోని తెలంగాణ భవన్‌లో బతుకమ్మ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధి ఏపీ జితేందర్ రెడ్డి హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూబతుకమ్మ పండుగ తెలంగాణ ఆత్మగౌరవానికి, అస్తిత్వానికి ప్రతీక అని అన్నారు. ఈ బతుకమ్మ వేడుకలకు పలువురు కేంద్ర ప్రభుత్వ ఉన్నతాధికారులు, తెలంగాణ రెసిడెంట్ కమిషనర్ గౌరవ్ ఉప్పల్, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ భవన్ల అధికారులు,ఇతర సిబ్బంది, ఢిల్లీలోని తెలుగు ప్రజలు హాజరయ్యారు.







# సమాజానికి సమర్థులైన పౌరులను అందించండి

- వారిని తీర్చి దిద్దే బాధ్యత టీచర్లుగా మీపైనే ఉంది
- సమాజంలో బడులే కీలక భూమిక పోషించాలి
- కొలువు దయ్యాన్ని నమ్ముకోవడం వల్లనే ఉద్యోగాలు రాలే
- ప్రభుత్వ పాఠశాలల పనితీరు మెరుగు పర్చేలా చర్యలు
- డిఎస్సీ నియాక పత్రాల అందచేతలో సిఎం రేవంత్

**తొలి అక్షరం/హైదరాబాద్,అక్టోబర్ 9:** సమర్థులైన పౌరులను తీర్చిదిద్దే బాధ్యత కొత్తగా ఉద్యోగాల్లో చేరుతున్న టీచర్లపైనే ఉందని, పాఠశాలలు అందుకు వేదిక కావాలని సిఎం రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. మీకు వచ్చిన ఈ బాధ్యతను సమర్థంగా ఉపయోగించి సమాజానికి మంచి పౌరులను అందించాలన్నారు. కెసిఆర్ ఇంట్లో ఉద్యోగాలు ఊడగొట్టడం వల్లనే ఇవాళ తెలంగాణలో కొలువుల జాతర సాగుతోందన్నారు. డీఎస్సీ విజేతలను చూస్తే దసరా పండుగ ముందే వచ్చినట్లు అనిపిస్తోందని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. టీచర్లే తెలంగాణ వారధులు.. నిర్మాతలని, పేద విద్యార్థులను ఉత్తమంగా తీర్చిదిద్దే బాధ్యత వారిపైనే ఉందని తెలిపారు. హైదరాబాద్ ఎల్బీ స్టేడియంలో డీఎస్సీ విజేతలకు ఉద్యోగ నియామక పత్రాలను సిఎం రేవంత్ స్వయంగా అందజేసారు. ఈ కార్యక్రమంలో సీఎం రేవంత్ మాట్లాడుతూ కొత్త టీచర్లకు కీలక సూచనలు చేశారు. తెలంగాణలో 30వేల పాఠశాలలు ఉంటే.. 24లక్షల మంది విద్యార్థులు చదువుతున్నారు. ప్రైవేటు యాజమాన్యంలో 10 వేల పాఠశాలలు ఉంటే 34లక్షల మంది విద్యార్థులు చదువుతున్నారు. ప్రైవేటులో మీకంటే ఎక్కువ చదువుకున్నవారు, మీకన్నా గొప్ప వ్యక్తులు, అనుభవం ఉన్నవారు బోధిస్తున్నారా? అని ప్రశ్నించారు. ప్రభుత్వ బడికి వెళ్లడమంటేనే గ్రామాల్లో సైతం నామోషీగా భావిస్తున్నారు. ఉపాధి హామీ కూలికి పోయిన వారు కూడా తాము తిన్నా తినకపోయినా, పుస్తెలు అమ్మి అయినా తమ పిల్లలను ప్రైవేటు బడి, కాన్వెంట్‌కు పంపాలనుకుంటున్నారు. ప్రభుత్వ పాఠశాలకు పంపాలంటే..

వివరాలు 2లో

## కాంగ్రెస్‌వన్నీ విభజన రాజకీయాలు

- హర్యానా ఫలితాలపై వక్రభాష్యాలు
- మండిపడ్డ ప్రధాని మోడీ

**తొలి అక్షరం/ముంబయి,అక్టోబర్ 9:** సమాజంలో కాంగ్రెస్ విష బీజాలు నాటుతూ..హిందువులను విభజించాలని చూస్తోందని ప్రధాని నరేంద్ర మోదీ కాంగ్రెస్ పార్టీపై విమర్శలు గుప్పించారు. కాంగ్రెస్ తీరును విమర్శిస్తూ ఆగ్రహం వ్యక్తం చేశారు. ముస్లింలను కేవలం ఓటు బ్యాంకు కోసమే వాడుకుంటున్నా రని దుయ్యబట్టారు. హరియాణా ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ విజయాన్ని ప్రస్తావిస్తూ, అక్కడ కాంగ్రెస్ చేసిన కుట్రలన్నీ విఫలమయ్యాయని అన్నారు. మహారాష్ట్రలో రూ.7,600 కోట్ల విలువైన వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రధాని శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ప్రజలనుద్దేశించి మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. హరియాణా ఎన్నికల్లో భాజపా చారిత్రాత్మక విజయం దేశ ప్రజల ఆలోచనను తెలియజేస్తోందని అన్నారు. రాష్ట్రంలో ఉన్న ఆదివాసీలు, ఇతర వెనుకబడిన తరగతులు, దళితులు భాజపాకు అండగా నిలిచారని పేర్కొన్నారు. కాంగ్రెస్ తమ రిజర్వేషన్లను లాక్కొని తమను ఓటు బ్యాంకుగా వాడుకుంటోందని దళితులు గ్రహించారు. దేశంలోని రైతులను కూడా కాంగ్రెస్ తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేసింది. కానీ, తమకు కనీస మద్దతు ధర(ఎంఎస్‌పీ)

వివరాలు 2లో



## ఒమర్ అబ్దుల్లాకు శుభాకాంక్షలు తెలిపిన కేటీఆర్

**తొలి అక్షరం/హైదరాబాద్,అక్టోబర్ 9:** జమ్మూకశ్మీర్ అసెంబ్లీ ఎన్నికల ఫలితాల్లో అద్భుత విజయం సొంతం చేసుకున్న ఒమర్ అబ్దుల్లాకు కేటీఆర్ ఎక్స్ (ట్విట్టర్) వేదికగా శుభాకాంక్షలు తెలియజేశారు.మళ్లీ జమ్మూ కశ్మీర్లో పునరాగమనం చేయడం అద్భుతమని కొనియాడారు. భారత్లోని అత్యంత అందమైన రాష్ట్రానికి పరిపాలన అందించ నున్న మీకు మరోసారి శుభాకాంక్షలు అని కేటీఆర్ తన ట్వీట్లో పేర్కొన్నారు.

## పారిశ్రామిక దిగ్గజం రతన్ టాటా కన్నుమూత



**తొలి అక్షరం/ముంబయి,అక్టోబర్ 9:** పారిశ్రామికవేత్త, టాటా గ్రూప్స్ గౌరవ ఛైర్మన్ రతన్ టాటా (86) కన్నుమూశారు. అనారోగ్య సమస్యలతో రతన్ టాటాను ముంబయిలోని బ్రీచ్ క్యాండీ హాస్పిటల్‌లో చేర్చారు.బుధవారం రాత్రి తుదిశ్వాస విడిచారు.1937 డిసెంబర్ 28న నావల్ టాటా- సోనీ టాటా దంపతులకు రతన్ టాటా జన్మించారు. 1990 నుంచి 2012 వరకు టాటా గ్రూప్‌నకు ఛైర్మన్‌గా ఉన్నారు. అక్టోబర్ 2016 నుంచి ఫిబ్రవరి 2017 వరకు తాత్కాలిక ఛైర్మన్‌గా వ్యవహరించారు. రతన్ టాటా న్యూయార్క్ కార్నల్ యూనివర్సిటీ నుంచి బీ-ఆర్క్ డిగ్రీ పొందారు. 2000లో రతన్ టాటా భారత మూడో అత్యున్నత పౌర పురస్కారమైన పద్మభూషణ్, 2008లో రెండో అత్యున్న పౌర పురస్కారమైన పద్మవిభూషణ్ అందుకున్నారు.

# హర్యానాలో గెలుపును చేతులారా జారవిడుచుకున్నారు

- అంతర్గ విభేదాలే కాంగ్రెస్ ఓటమికి కారణం
- ఏఐఎంఐఎం అధ్యక్షుడు అసదుద్దీన్ ఒవైసీ విమర్శలు



**తొలి అక్షరం/న్యూఢిల్లీ,అక్టోబర్ 9:** హర్యానా అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీపై గెలుపును చేతులారా జారవిడుచుకున్నారంటూ కాంగ్రెస్ పార్టీపై ఏఐఎంఐఎం అధ్యక్షుడు అసదుద్దీన్ ఒవైసీ బుధవారంనాడు విమర్శలు గుప్పించారు. తమ ఓటమికి ఈవీఎంలను కాంగ్రెస్ తప్పుపట్టడంపై ఆక్షేపణ తెలిపారు. ఈవీఎంలను తప్పుపట్టడం చాలా సులభమని, ఈవీఎంల వల్ల మీరు (కాంగ్రెస్) నెగ్గినప్పుడు మాట్లాడరని, ఓడిపోతే మాత్రం ఈవీఎంలను తప్పు పడుతుంటారని అన్నారు. ఎన్నికల్లో బీజేపీ ఓడిపోయేందుకు అనేక ప్రతికూల అంశాలు ఉన్నాయి. హర్యానాలో ప్రభుత్వ వ్యతిరేకత ఉంది. కాంగ్రెస్ పార్టీ అంతర్గత విభేదాల వల్లే బీజేపీ గెలిచింది. పరిస్థితిని బీజేపీ తనకు అనుకూలంగా మార్చుకుందని ఒవైసీ విశ్లేషించారు. పదేళ్ల బీజేపీ పాలనలో ప్రభుత్వ వ్యతిరేకతను కాంగ్రెస్ పార్టీ సమర్థవంతంగా ఉపయోగించుకుని ఉండాల్సిందని, కానీ ఆ పార్టీ అంతర్గత వ్యవహారాలు బీజేపీకి లబ్ది చేకూర్చాయని అన్నారు. బీజేపీకి ఏ చిన్న అవకాశం ఇచ్చినా ఎన్నికల్లో దానిని తమకు అనూకులంగా మార్చుకుంటుందని చెప్పారు. బీజేపీ విజయానికి విద్వేష ప్రచారమే కారణమని అనడం సరికాదని 2024 పార్లమెంటు ఎన్నికల తర్వాత కూడా తాను చెప్పానని, సమయం వచ్చినప్పుడు కూడా తాను తరచు ఈ విషయం చెబుతూనే ఉంటా నని అన్నారు. 'మరి బీజేపీ విజయానికి కారణం ఎవరు? మీరే (కాంగ్రెస్) ప్రధాన విపక్షంగా ఉన్నారు. బీజేపీని ఓడించే సువర్ణావకాశం మీకు ఉంది. కానీ ఆ అవకాశం

వివరాలు 2లో

# ఎస్సీ వర్గీకరణ చేయకుండా డిఎస్సీ నియామకాలు

- ప్రభుత్వ తీరుకు నిరసనగా ఎమ్మార్పీఎస్ ఆందోళన
- ఇందిరాపార్క్ వద్ద మందకృష్ణను అడ్డుకున్న పోలీసులు



**తొలి అక్షరం/హైదరాబాద్,అక్టోబర్ 9:** డిఎస్సీలో ఎస్సీ రిజర్వేషన్లు అమలు చేయకపోవడాన్ని నిరసిస్తూ ఎమ్మార్పీఎస్ రాష్ట్రవ్యాప్తంగా బుధవారం ఆందోళన చేపట్టింది. ఈ క్రమంలో నగరంలో ఆందోళనకు దిగిన ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు మందకృష్ణ మాదిగను పోలీసులు అరెస్ట్ చేశారు. ఎస్సీ వర్గీకరణను అమలు చేయకుండా డీఎస్సీ ద్వారా టీచర్ ఉద్యోగాల పోస్టులను

వివరాలు 2లో

## జమ్మూలో గెలుపు.. రాజ్యాంగం సాధించిన విజయం: రాహుల్ గాంధీ

**తొలి అక్షరం/న్యూఢిల్లీ,అక్టోబర్ 9:** హర్యానాలో అనూహ్య ఫలితాలపై విశ్లేషణ చేస్తున్నట్టు కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ చెప్పారు. కౌంటింగ్ ప్రక్రియపై తమకు అందిన ఫిర్యాదుల గురించి ఎన్నికల కమిషన్‌కు తెలియజేస్తామన్నారు. 'హర్యానాలో అనూహ్య ఫలితాలపై విశ్లేషణ చేస్తున్నాం. చాలా అసెంబ్లీ నియోజకవర్గాల నుంచి ఫిర్యాదులు వస్తున్నాయి. వాటి గురించి ఎన్నికల సంఘానికి తెలియజేస్తాం.హర్యానాలో పార్టీ గెలుపు కోసం తీవ్రంగా శ్రమించిన కార్యకర్తలు, నేతలు.. ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు. ప్రజల హక్కులు, సామాజిక, ఆర్థిక న్యాయం కోసం కాంగ్రెస్ పోరాడుతూనే ఉంటుంది' అని రాహుల్ పేర్కొన్నారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా ఆయన ట్వీట్ చేశారు.హర్యానాలో మొత్తం 90 అసెంబ్లీ స్థానాలకు గానూ 48 చోట్ల కమలం పార్టీ విజయం సాధించింది. కాంగ్రెస్ కేవలం 37



సీట్లకే పరిమితమైంది. ఈ ఫలితాలపై కాంగ్రెస్ నేతలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. ఈసీ పనితీరుతోపాటు ఈవీఎంలపైనా ఆరోపణలు చేస్తున్నారు.జమ్మూ ఎన్నికల ఫలితాలపై కూడా రాహుల్ స్పందించారు. ఆ ప్రాంత ప్రజలకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ గెలుపు రాజ్యాంగం సాధించిన విజయంగా అభివర్ణించారు.

## పదేళ్లలో ఎన్ని ఉద్యోగాలు ఇచ్చారు.?: మంత్రి పొన్నం



తొలి అక్షరం/హైదరాబాద్,అక్టోబర్ 9: గత పదేళ్లలో కేసీఆర్ సర్కారు ఎన్ని ఉద్యోగాలు ఇచ్చిందని మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రశ్నించారు.గాంధీ భవన్‌లో బుధవారం 'మంత్రులతో ముఖా ముఖీ' కార్యక్రమంలో మాట్లాడారు. విద్యార్థులు, నిరుద్యో గులు తమ ప్రభుత్వంపై సంతృప్తిగా ఉన్నారని అన్నారు.గత ప్రభుత్వం 150 మందికి మాత్రమే విదేశీ విద్యానిధి ఇచ్చిందని, తమ ప్రభుత్వం 500 మందికి ఇస్తోందని తెలిపారు.మూసీ నిర్వాసితులకు పునరావాసం కల్పించాకే ఖాళీ చేయిస్తున్నామని తెలిపారు.

## అవినీతి భార్యను ఏసీబీ అధికారులకు పట్టించిన భర్త



తొలి అక్షరం/ హైదరాబాద్, అక్టోబర్ 9: హైద రాబాద్ శివార్లులోని, మణికొండ మున్సిపల్ కార్యాల యంలో డీఈఈగా ఉద్యోగం నిర్వహిస్తున్న దివ్యజ్యోతి, కాంట్రాక్టర్ల నుంచి లంచంగా తీసుకుంటుండగా, ఏసీబీ అధికారులకు సమాచారం ఇచ్చి పట్టించాడు.కట్టుకున్న భర్త అవినీతిగా తీసుకున్న నగదును ఇంట్లో ఎక్కడ పడితే అక్కడా పెడుతుందని భర్త శ్రీపాద్ తెలిపారు. బీరువాలో పరుపు కింద దేవుని గుడిలో, కిచెన్ లో పూల కుండీలో ఎక్కడ పడితే అక్కడే పేపర్లో చుట్టిన నోట్ల కట్టలతో ఉన్న వీడియోను భర్త శ్రీపాద్ బయట పెట్టాడు.లంచం తీసుకోవడంపై భార్యాభర్తల మధ్య చాలా సార్లు గొడవలు జరిగినట్లు తెలుస్తుంది అయినా తీరు మార్చుకోక పోవడంతో లంచగొండి భార్యను అధికారులకు పట్టించాడు.

## మనమరాలు పెళ్లికి, సీఎంను ఆహ్వానించిన మంత్రి మల్లారెడ్డి



తొలి అక్షరం/హైదరాబాద్,అక్టోబర్ 9:తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని, బిఆర్ఎస్ మాజీమంత్రి మల్లారెడ్డి, ఆయన అల్లుడు మర్రి రాజశేఖర్ రెడ్డి, బుధవారం రోజున సీఎం రేవంత్ రెడ్డి నివాసంలో కలిశారు. ఈ సందర్భంగా మల్లారెడ్డి తన మనవరాలు వివాహానికి ,రావాలని సీఎం రేవంత్ రెడ్డిని ఆహ్వానించారు.తన మనమరాలి మ్యారేజ్ నిమిత్తం ప్రముఖులను కలిసి పెళ్లి పత్రికలు ఇస్తున్నారు. ఏపీ, తెలంగాణ ముఖ్యమంత్రులను స్వయంగా ఆహ్వానిం చారాయన.ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ తన మనమరాలి పెళ్లికి పిలిచేందుకు వచ్చాననే తప్ప ఇతర రాజకీయ పరిణామాలు ఏమి లేవని మాజీ మంత్రి మల్లారెడ్డి అన్నారు.

## రైతుబంధు నిధులు కాజేసిన లేడీ తహసిల్దార్

**- అరెస్ట్ చేసి రిమాండ్‌కు పంపిన పోలీసులు**



తొలి అక్షరం/సూర్యాపేట,అక్టోబర్ 9: సూర్యాపేట జిల్లా హుజుర్‌నగర్‌లో రైతుబంధు కుంభకోణం వెలుగుచూసింది. తహసిల్దార్ జయశ్రీని అరెస్ట్ చేసి.. 14 రోజులు రిమాండ్ తరలించారు. ప్రస్తుతం నల్లగొండ జిల్లా అనుముల తాసిల్దార్ గా పనిచేస్తున్న జయశ్రీ గతంలో హుజూర్నగర్ తాసిల్దార్ గా పని చేశారు. ఆమె, ధరణి ఆపరేటర్ జగదీష్ తో కలిసి రైతుబంధు నిధులు కొట్టేసింది. వారిని పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్ లోకి తీసుకున్నారు. హుజూర్నగర్, బూరుగడ్డ రెవిన్యూ పరిధిలో 36.23 ఎకరాలకు ధరణి ద్వారా పాసుపుస్తకాలు పొంది రైతుబంధు నిధులు కాజేశారు. మొత్తం రూ.14,63,004 రైతుబంధు నిధులు తహసిల్దార్, ధరణి ఆపరేటర్ కలిసి దారి మళ్లించారు. తహసిల్దార్ జయశ్రీ ధరణి ఆపరేటర్ జగదీష్ బంధువుల పేరిట 2019 పట్టాదారు పాసుబుక్కులు జారీ చేసింది. తహసిల్దార్, పట్టాదారులు రైతుబంధు డబ్బులను సగం సగం పంచుకున్నారు.

# సమాజానికి సమర్థులైన పౌరులను అందించండి

(మొదటి పేజీ తరువాయి)

ఎందుకు ఇబ్బందిపడుతున్నారో ఆలోచించండి. మీకు ఏ సమస్య ఉన్నా పరిష్కరించే బాధ్యత నేను తీసుకుంటా.. కానీ, విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దేందుకు మీరు కృషిచేయండని సూచించారు. నిరుపేదలు బంగారం అమ్మి ప్రైవేటు పాఠశాలలకు పిల్లల్ని పంపే పరిస్థితి మారాలని సీఎం రేవంత్ రెడ్డి ఆకాంక్షించారు. కొత్తగా నియమితులైన ప్రభుత్వ ఉపాధ్యాయులే ఈ పరిస్థితికి కారణాలను అన్వేషించాలన్నారు. తెలంగాణ బిడ్డలకు నాణ్యమైన విద్యనందించడంతో పాటు వారిని భవిష్యత్తులో డాక్టర్లుగా, లాయర్లు, ఇంజినీర్లు, సైంటిస్టులు, ఐఏఎస్, ఐపీఎస్‌లు, ప్రజాప్రతినిధులుగా తీర్చిదిద్దాల్సిన బాధ్యత మీదే. నేను ప్రభుత్వ బడిలో చదువుకున్నా.. సీఎం అయ్యాను. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, కేశవరావు, కోదండరాం వంటి ఎందరో ప్రభుత్వ బడిలోనే చదివారు. కార్పొరేట్ బడిలో చదువుకోలేదు. మీలాంటి టీచర్లు చెప్పిన చదువుతోనే ఈ స్థాయికి వచ్చాం. జాతి నిర్మాతలను తీర్చిదిద్దిన క్షేత్రం ప్రభుత్వ బడి. స్కూళ్లలో అన్ని వసతులూ కల్పించేందుకు కృషిచేస్తున్నాం. అన్ని నియోజకవర్గాల్లో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్లు ప్రారంభిస్తున్నాం. ఈ నెల 11న ఇంటిగ్రేటెడ్ స్కూళ్లకు శ్రీకారం చుడుతున్నాం. విద్యకు బడ్జెట్‌లో రూ.25వేల కోట్లు కేటాయించాం. ఐటీఐలను అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్లుగా ఆధునీకరిస్తున్నాం అని అన్నారు. ప్రత్యేక తెలంగాణ కోసం నిరుద్యోగులు ఆత్మబలిదానాలు చేసుకున్నారు. రెండుసార్లు కోరి కొరివి దెయ్యాన్ని తెచ్చుకున్నట్లుగా బీఆర్ఎస్‌కు అధికారం ఇచ్చాం. ప్రత్యేక తెలంగాణలో ఉద్యోగాలు భర్తీ అవుతాయని అందరూ ఆశించినా.. తెలంగాణ వచ్చిన మూడేళ్లకు డీఎస్సీ నోటిఫికేషన్ ఇచ్చారు. గతంలో నోటిఫికేషన్ ఇచ్చిన రెండేళ్లకు నియామక ప్రక్రియ పూర్తి చేశారు. గత ప్రభుత్వం నిరుద్యోగుల సమస్యలు తీర్చలేదు. యువతకు ఉద్యోగాలు రావాలంటే.. కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావు, కవిత ఉద్యోగాలు ఊడాలని గతంలో చెప్పాను. కాంగ్రెస్ ప్రభుత్వం రావాలని నిరుద్యోగులు బాధ్యత తీసుకున్నారు. 90 రోజుల్లో 30వేల కొలువులు భర్తీ చేసి నియామక పత్రాలు అందజేశాం. 65 రోజుల్లో డీఎస్సీ నియామక ప్రక్రియ పూర్తి చేశాం అని వివరించారు. రాష్ట్ర పునర్నిర్మాణంలో ప్రభుత్వ బడుల పాత్ర కీలకం. డీఎస్సీ నోటిఫికేషన్ అడ్డుకోవాలని కొరివి దెయ్యాలు యత్నించాయి. కేసులు వేసి డీఎస్సీ నోటిఫికేషన్ అడ్డుకోవడానికి కుట్రలు చేశారు. రాష్ట్ర పునర్నిర్మాణంలో భవిష్యత్తు తరాలకు టీచర్లు ఆదర్శంగా మారబోతున్నారు. డీఎస్సీ విజేతల సంతోషాన్ని చూసి కొందరు కళ్లల్లో కారం పెట్టుకొంటారు. ఎంపీగా కవిత ఓడిపోగానే కేసీఆర్ ఎమ్మెల్సీ పదవి ఇచ్చారు. పేదల గురించి ఆలోచించలేదు గానీ.. కుమార్తెకు మాత్రం 6 నెలల్లో ఎమ్మెల్సీ పదవి ఇచ్చారు. పేదల మేలు కోసం విశ్రాంతి తీసుకోకుండా శ్రమిస్తున్నాం. బాధ్యత కలిగిన ప్రతిపక్షంగా సలహాలు, సూచనలు ఇవ్వాలి. తెలంగాణ సమాజంపై బీఆర్ఎస్‌కు ఎందుకంత కోపం? ఏడు లోక్‌సభ స్థానాల్లో బీఆర్ఎస్‌కు డిపాజిట్లు పోయాయి. రాష్ట్రాన్ని అభివృద్ధి చేయాలని ప్రజలు మాకు అధికారం ఇచ్చారు. మా ప్రభుత్వాన్ని పడగొడతామని బీఆర్ఎస్ అంటోంది.. ఇది న్యాయమా? బీఆర్ఎస్‌కు అధికారం రాదు.. తెలంగాణ ప్రజలు ఇవ్వరని మరోమారు స్పష్టం చేశారు. విద్యార్థులకు సాంకేతిక శిక్షణ ఇచ్చి.. ఉద్యోగ అవకాశాలను పెంపొందిస్తాం. రాష్ట్రంలో ఏటా 1.10లక్షల మంది విద్యార్థులు ఇంజినీరింగ్ పట్టాలు పొందుతున్నారు. నైపుణ్యాలు పెంపొందించేందుకు యంగ్ ఇండియా స్కిల్ వర్సిటీని ప్రారభించాం. స్కిల్ వర్సిటీ ద్వారా సాంకేతిక నైపుణ్యం అందిస్తున్నాం. ఒలింపిక్స్ వేదికల్లో దేశం పరిస్థితి ఏంటో చూశాం. నాలుగు కోట్లు జనాభా ఉన్న దక్షిణ కొరియాకు ఒలింపిక్స్‌లో 32 పతకాలు వస్తే.. 140 కోట్ల జనాభా ఉన్న భారత్‌కు ఆ తరహాలో ఒలింపిక్స్‌లో ఎందుకు పతకాలు రాలేదు? తెలంగాణ యువత మత్తుకు బానిసలయ్యారు. వ్యసనాలకు బానిసలై.. యువత తప్పుదోవ పడుతున్నారు. 2028 ఒలింపిక్స్‌లో తెలంగాణ అ÷-లథెట్లకు బంగారు పతకాలు రావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో డిప్యూటి సిఎం మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, సీతక్క, పొన్నం ప్రభాకర్, సిఎస్ శాంతికుమారి, ఆచార్య కోదండరామ్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌వన్నీ విభజన రాజకీయాలు

(మొదటి పేజీ తరువాయి)

ఎవరు ఇచ్చారో హరియాణా రైతులకు తెలుసు కాబట్టే వారు భాజపాను గెలిపించారు. ప్రజలు కాంగ్రెస్‌కు సరైన గుణపాఠం చెప్పారని మోదీ అన్నారు. హరియాణాలో కాంగ్రెస్ అధికారంలోకి రావాలనే ఉద్దేశంతో ప్రజల్లో తమను తప్పుగా చూపించడానికి ఎన్నో కథనాలు రచించి.. ద్వేషపూరిత రాజకీయాలకు పాల్పడిందని ఆరోపించారు. సమాజాన్ని నాశనం చేయడానికి పూనుకున్న ఈ శక్తులన్నింటికీ రాబోయే ఎన్నికల్లో మహారాష్ట్ర ప్రజలు తగిన సమాధానం ఇస్తారని భావిస్తున్నట్లు పేర్కొన్నారు. రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే ప్రజలు భాజపా-మహాయుతి ప్రభుత్వానికి ఓటు వేయాలని కోరారు. అయితే ప్రధాని నరేంద్ర మోదీ వ్యాఖ్యలను కాంగ్రెస్ నేత పవన్ ఖేడా ఖండించారు. ప్రధాని రాజకీయ ప్రసంగాల కోసం ప్రభుత్వ కార్యక్రమాలను ఎందుకు ఉపయోగించుకుంటున్నారని ప్రశ్నించారు. ఇలాంటి ప్రసంగాల కోసం ప్రజల డబ్బును దుర్వినియోగం చేయకుండా భాజపా సొంత సొమ్ముతో వేదికలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు.

## మండలి చీఫ్‌విప్‌గా పట్నం బాధ్యతలు స్వీకరణ

**- అభినందనలు తెలిపిన పలువురు నేతలు**



తొలి అక్షరం/హైదరాబాద్,అక్టోబర్ 9: రాష్ట్ర శాసనమండలి చీఫ్ విప్ గా డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి బాధ్యతలను స్వీకరించారు. అసెంబ్లీ సెక్రటరీ నరసింహచార్యులు సమక్షంలో బాధ్యతలను స్వీకరించారు.అనంతరం మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలవగా, ఆయన మహేందర్ రెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు. వాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, మంత్రులు శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్,ఎమ్మెల్యేలు రామ్మోహన్ రెడ్డి, ప్రకాష్ గౌడ్ ,ఈర్లపల్లి శంకర్, మల్ రెడ్డి రంగారెడ్డి, మ్మెల్సీలు కోదండరాం, బల్మూరి వెంకట్, ఎగ్గే మల్లేష్, భాను ప్రకాష్, ప్రభాకర్, మాజీ ఎంపీ మధుయాష్కి గౌడ్, మాజీ ఎంపీ గడ్డం రంజిత్ రెడ్డి, వికారాబాద్ జిల్లా పరిషత్ మాజీ చైర్పర్సన్ పట్నం సునీత మహేందర్ రెడ్డి,హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలకు చెందిన నాయకులు వజ్రేష్ యాదవ్ , చరణ్ కౌశిక్ యాదవ్ , పరమేశ్వర్ రెడ్డి రామ్మోహన్ గౌడ్, రోహిన్ రెడ్డి కొలను హనుమంత్ రెడ్డి, భీమ్ భరత్, పట్నం రినీష్ రెడ్డి, తదితరులు మహేందర్ రెడ్డి ని కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

## దసరా బస్సుల్లో ప్రత్యేక చార్జీలు

**- వెల్లడించిన ఆర్టీసీ ఎండి సజ్జన్నార్**



తొలి అక్షరం/హైదరాబాద్,అక్టోబర్ 9: పండుగ వేళ ప్రయాణికులకు టీజీఎస్ఆర్టీసీ యాజమాన్యం షాకింగ్ న్యూస్ చెప్పింది. దసరా వేళ స్పెషల్ బస్సుల పేరుతో ప్రయాణికుల జేబులకు చిల్లు పెట్టేందుకు సిద్ధమైంది. దసరా రద్దీ దృష్ట్యా స్పెషల్ బస్సులు నడుపుతున్నామని ప్రకటించిన ఆర్టీసీ.. ఆ బస్సుల్లో ప్రత్యేక ఛార్జీలు ఉంటాయని స్పష్టం చేసింది. దసరా రద్దీ నేపథ్యంలో ప్రత్యేకంగా 6,300 బస్సులు నడుపుతున్నామని ఆర్టీసీ ఎంపీ సజ్జనార్ ప్రకటించారు. అలాగే మహాలక్ష్మి స్కీమ్ కింద మరో 600 బస్సులను అదనంగా నడిపిస్తున్నామన్నారు. అయితే స్పెషల్ బస్సుల్లో అదనపు ఛార్జీలు ఉంటాయని సజ్జనార్ స్పష్టం చేశారు. రిటర్న్ జర్నీలో ఖాళీగా బస్సులు రావాల్సి ఉంటుందని.. అందుకే కొంత ఛార్జీలు పెంచడం జరిగిందని సజ్జనార్ వివరించారు.ఇప్పటికే కొన్ని బస్సులు నడుస్తున్నాయని.. గురువారం నుంచి మొత్తం బస్సులను నడిపిస్తామని ఆర్టీసీ ఎండీ సజ్జనార్ తెలిపారు. ఈ నెల 14వ తేదీ వరకు ఈ స్పెషల్ బస్సులు అందుబాటులో ఉంటాయని చెప్పారు. అయితే, మహాలక్ష్మి పథకంలో భాగంగా ఫ్రీ జర్నీ చేసే మహిళలు తప్పకుండా తమ ఆధార్ కార్డు చూపించాలని స్పష్టం చేశారు. కార్డు చూపించకుండా ఆర్టీసీ సిబ్బందితో వాగ్వాదానికి దిగొద్దని కోరారు. దసరా సందర్భంగా నగరంలోని ప్రజలు తమ తమ సొంతూళ్లకు పయనం అవుతున్నారు. ఇప్పటికే స్కూళ్లు, కాలేజీలకు హాలిడేస్ ప్రకటించింది తెలంగాణ ప్రభుత్వం. దీంతో హైదరాబాద్‌లో హాస్టళ్లలో ఉండి చదువుకునే కాలేజీ విద్యార్థులంతా ఊరు బాట పట్టారు. పెద్దలు సైతం తమ తమ సొంతూళ్లకు పయనమవుతుండటంతో ఆర్టీసీ బస్టాండ్‌లన్నీ ప్రయాణికులతో కిటకిటలాడు తున్నాయి. బస్సుల్లో విపరీతమైన రద్దీ ఉంటుంది. ఇప్పటికే ప్రయాణికులకు సరిపడా బస్సులు లేవని ప్రయాణికులు ఆందోళనకు గురవుతున్నారు. మరో రెండు రోజులు పోతే.. ప్రయాణికుల రద్దీ మరింత పెరిగే అవకాశం ఉంది. దీనిని దృష్టిలో ఉంచుకుని.. మరిన్ని బస్సులను నడపాలని ఆర్టీసీ యాజమాన్యానికి ప్రయాణికులు విజ్ఞప్తి చేస్తున్నారు.

## ఎస్సీ వర్గీకరణ చేయకుండా డిఎస్సీ నియామకాలు

(మొదటి పేజీ తరువాయి)

భర్తీ చేయడాన్ని నిరసిస్తూ మందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో బుధవారం ఇందిరాపార్క్ ధర్నా చౌక్ నుంచి మాదిగల నిరసన ప్రదర్శన చేపట్టారు. దీంతో ఈ నిరసనను పోలీసుల అడ్డుకున్నారు. ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగతో పాటు, పలువురు ఎమ్మార్పీఎస్ నేతలను అదుపులోకి తీసుకున్నారు. ఈ క్రమంలో ఇందిరాపార్క్ వద్ద ఎమ్మార్పీఎస్ నేతలు, పోలీసులకు మధ్య వాగ్వివాదం తోపులాట ఉద్రిక్తతకు దారి తీసింది. ఇందిరాపార్క్ ధర్నాచౌక్ నుంచి లోయర్ ట్యాంక్ బండ్‌లోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహం వరకు నిర్వహించ తలపెట్టిన మాదిగల నిరసన ధర్నాను పోలీసులు అడ్డుకున్నారు. అరెస్ట్ చేసిన ఆందోళనకారులను నగరంలోని వివిధ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా మందకృష్ణ మాట్లాడుతూ.. ఇప్పటికైనా సీఎం రేవంత్ రెడ్డి స్పందించి మాదిగలకు డీఎస్సీ ద్వారా వచ్చే ఉద్యోగాలను కల్పించిన తర్వాతే నియామక పత్రాలు అందజేయాలని డిమాండ్ చేశారు. అలా కాకుండా ముందుగానే నియామక పత్రాలు అందజేయడం వల్ల మాదిగలు అన్యాయానికి గురయ్యే ప్రమాదం ఉందని ఆరోపించారు. సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు ప్రకారం తెలంగాణ రాష్ట్రంలో నూతనంగా చేపట్టే ఉద్యోగ నియామకాల్లో రిజర్వేషన్లు పాటించాలంటూ శాంతియుతంగా ర్యాలీ నిర్వహిస్తున్న ఎమ్మార్పీఎస్ నేతలను, కార్యకర్తలు ఉద్యమ కారులను అరెస్టు చేయడం ఎంతవరకు సమంజసమని ఆయన ప్రశ్నించారు. సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీలను అమలు చేయలేదా అని ప్రశ్నించారు. అలాగే ర్యాలీలు నిర్వహిస్తున్న వారిని అడ్డుకొని అరెస్ట్ చేయడం దారుణమంటూ మందకృష్ణ మాదిగ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణ చేయకుండానే ఉద్యోగాల భర్తీని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వేగవంతం చేశారని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం నమ్మక ద్రోహం చేసిందని.. మాదిగలను నట్టేట ముంచుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మాదిగల పట్ల ఎనలేని ప్రేమ ఉన్నట్లు రేవంత్ రెడ్డి మాట్లాడుతూ ఆచరించడం లేదని.. మాలల పక్షాన నిలుస్తున్నారన్నారు. రేవంత్ రెడ్డి మాలలకు కొమ్ము కాస్తూ మాదిగలకు ద్రోహం చేస్తున్నారని విమర్శించారు. అసెంబ్లీ ఎన్నికల్లో పీసీసీ చీఫ్‌గా మాదిగలకు తక్కువ సీట్లు ఇచ్చి.. మాలలకు ఎక్కువ టికెట్లు ఇచ్చారని మండిపడ్డారు. శాసనసభ ఎన్నికల్లో మాదిగలకు నాలుగు సీట్లు తగ్గడానికి కారణం రేవంత్ రెడ్డి అని ఆరోపించారు. అసెంబ్లీ సాక్షిగా ఎస్సీ వర్గీకరణను తొలుత దేశంలో అమలు చేసే రాష్ట్రంగా తెలంగాణ నిలుస్తుందని చెప్పారని గుర్తుచేశారు. సుప్రీం కోర్టు తీర్పు ఇచ్చిన అర్ధ గంటకే రేవంత్ రెడ్డి ప్రకటించారన్నారు. నోటిఫికేషన్ ఇచ్చిన ఉద్యోగాలకు కూడా ఎస్సీ వర్గీకరణ అమలు చేస్తామని చెప్పారని తెలిపారు. అయితే రెండు నెలలు కాకముందే రేవంత్ రెడ్డి మాదిగలకు వెన్నుపోటు పొడిచారని మందకృష్ణ విరుచుకుపడ్డారు.

## ధాన్యం సేకరణపై మంత్రివర్గ ఉపసంఘం ఏర్పాటు

తొలి అక్షరం/హైదరాబాద్,అక్టోబర్ 9: ధాన్యం సేకరణకు సంబంధించిన పలు అంశాలపై అధ్యయనం చేసి సిఫార్సులు చేసేందుకు ప్రభుత్వం మంత్రివర్గ ఉపసంఘాన్ని నియమించింది. ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క, మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, దుద్దిళ్ల శ్రీధర్ బాబు, తుమ్మల నాగేశ్వరరావుతో కేబినెట్ సబ్ కమిటీ ఏర్పాటు చేసింది. పౌరసరఫరాల కమిషనర్ డీఎస్ చౌహాన్ కమిటీకి కన్వీనర్‌గా ఉంటారు. గోదాముల లీజు, రైస్ మిల్లర్ల నుంచి బ్యాంకు గ్యారంటీలు, మిల్లింగ్ ఛార్జీలు, తదితర అంశాలపై మంత్రివర్గ ఉపసంఘం అధ్యయనం చేసి ప్రభుత్వానికి నివేదిక ఇస్తుంది.

## హర్యానాలో గెలుపును చేతులారా జారవిడుచుకున్నారు

(మొదటి పేజీ తరువాయి)

ఉపయోగించుకోవడంలో మీరు విఫలం అయ్యారని కాంగ్రెస్ పార్టీని ఒవైసీ తప్పుపట్టారు. హర్యానా ఫలితాలను తాము అంగీకరించడం లేదని, అనేక చోట్ల పోలింగ్ ప్రక్రియలో అవకతవకలు జరిగాయని, ఈవీఎం తప్పిదాలు చోటుచేసుకున్నాయని కాంగ్రెస్ నేతలు పలువురు ఆరోపించారు. హిసార్, మహేంద్రగఢ్, పానిపట్‌లలో 99 శాతం బ్యాటరీ ఉన్న మిషీన్లతో బీజేపీ గెలిచిందని, కాంగ్రెస్ 60-70 బ్యాటరీ లెవల్స్ ఉన్న ఈవీఎంలతో గెలిచిందని వారు ఆందోళన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు రాహుల్ గాంధీ సైతం వివిధ నియోజకవర్గాల నుంచి ఫిర్యాదులు వచ్చాయని, వాటిని భారత ఎన్నికల కమిషన్ దృష్టికి తెస్తామని చెప్పారు. కాగా, ఫలితాలను అప్‌డేట్ చేయడంలో జాప్యం జరిగిందని కాంగ్రెస్ నేత జైరామ్ రమేష్ ఇప్పటికే ఆరోపణలను చేయగా, వాటిని ఈసీఐ నిర్ద్వంద్వంగా తోసిపుచ్చింది. బాధ్యతారాహిత్యమైన వ్యాఖ్యలని కొట్టిపారేసింది.

## మహిళలకు సిఎం రేవంత్ సద్దుల బతుకమ్మ శుభాకాంక్షలు



తొలి అక్షరం/హైదరాబాద్,అక్టోబర్ 9: పూలను పూజించే గొప్ప సంస్కృతికి నెలవు తెలంగాణ అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు.. తీరొక్క పూలతో రూపొందించే ఘనమైన బతుకమ్మలతో ఆడిపాడే సంబురాల్లో అఖరి రోజైన సద్దుల బతుకమ్మను పురస్కరించుకుని తెలంగాణలోని అక్కాచెల్లెళ్లందరకీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. సద్దుల బతుకమ్మ సందర్భంగా ట్యాంక్ బడ్ తో పాటు రాష్ట్రంలోని చెరువులన్నింటీ వద్ద ఏర్పాట్లు చేయాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు.

## ఎరువుల దుకాణాలలో తనిఖీలు నిర్వహించిన జిల్లా వ్యవసాయ అధికారి విజయ నిర్మల



**తొలి అక్షరం/దంతాలపల్లి, అక్టోబర్ 09:** దంతాలపల్లి మండల కేంద్రంలోని స్థానిక ఎరువుల దుకాణాలలో జిల్లా వ్యవసాయ అధికారివిజయ నిర్మల తనిఖీలు నిర్వహించడం జరిగింది. ఈ తనిఖీలలో భాగంగా మాట్లాడుతూ ప్రతి డీలరు స్టాక్ బోర్డు మైంటైన్ చేయాలని, ప్రతి రైతుకు బిల్ రిసిప్ట్ అందజేయాలని,స్టాకు మెయింటెనెన్స్ రిజిస్టర్లను ఎప్పటికప్పుడు అప్డేట్ చేసి ఈపాస్ మెషిన్ ద్వారా మాత్రమే ఎరువుల విక్రయం చేయాలని వారికి సూచించడం జరిగింది. ఈ తనిఖీల్లో భాగంగా మండల వ్యవసాయ అధికారి వాహిని, వ్యవసాయ విస్తరణ అధికారులు పాల్గొనడం జరిగింది.

## కాంగ్రెస్ పార్టీ నాయకుల కుటుంబాల పరామర్శ



**తొలి అక్షరం/పెద్దవంగర అక్టోబర్ 09:** పాలకుర్తి నియోజకవర్గం శాసనసభ్యులు మామిడాల యశస్వినిరెడ్డి కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి హనుమాండ్ల ఝాన్సీ రెడ్డి ఆదేశానుసారం జాటోత్ శంకర్ నాయక్ సంవత్సరికం మండల అధ్యక్షులు ముద్దసాని సురేష్ పరామర్శజాటోత్ శంకర్ నాయక్ సంవత్సరీకం బుధవారం ఆర్.సి తండా స్వగృహం నందు కుటుంబ సభ్యులు నిర్వహించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు ముద్దసాని సురేష్ తోపాటు పలువురు మండల ముఖ్య నాయకులు పాల్గొని నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు, సీతారాం నాయక్, బీసీ సెల్ మండల అధ్యక్షులు దాసరి శ్రీనివాస్, ఆర్.సి తండా గ్రామ పార్టీ అధ్యక్షులు జాటోత్ వెంకన్న,బానోత్ జగ్గు నాయక్, బానోత్ వెంకన్న నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ఆబిడ్డలకు ఇస్తామన్న తులం బంగారం హామీని నెరవేర్చాలి : ఎమ్మెల్యే వేముల

**తొలి అక్షరం/నిజామాబాద్,అక్టోబర్ 09:** పేదింటి అడబిడ్డ పెళ్లికి ఆసరాగా ఉండటానికి ఒక మేనమామ కట్నంగా కేసీఆర్ కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాన్ని ప్రారంభించారని ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి అన్నారు. వేల్పూర్, బాల్కొండ మండలాల లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్ లను పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ.. అప్పటి పీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి మేము అధికారంలోకి రాగానే లక్ష రూపాయలతో పాటు తులం బంగారం ఇస్తాం అని మాట ఇచ్చారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యారు. వారు అధికారంలోకి వచ్చి 10 నెలలు అయిన ఇచ్చిన తులం బంగారం మాట నెరవేర్చలేదని విమర్శించారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిననాటి నుంచి ఇప్పటి వరకు కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులు అందుకు న్న వారందరికి లక్ష రూపాయలతో పాటు తులం బంగారం ఇవ్వాలని, అడబిడ్డల పక్షాన రేవంత్ రెడ్డిని ఎమ్మెల్యే డిమాండ్ చేశారు. గత ప్రభుత్వంలో కేసీఆర్ దసరా పండుగకు పేదింటి అడబిడ్డలకు బతుకమ్మ చీరలు పంపిణీ చేశారు. ఈ ప్రభుత్వం చీరల పంపిణీ చేయలేదన్నారు. మూసి ప్రక్షాళన పేరుతో పేద ప్రజల ఇండ్లు కూల్చుతున్నారు. దీనివల్ల ఒక్క ఏకరానికైనా లాభ ం జరుగుతుందా? అని ప్రశ్నించారు. ఇచ్చిన హామీలను నెర వేర్చకుంటే ప్రజలు కాంగ్రెస్‌ను మూసీలో ముంచుతారన్నారు.



## చెన్నారావుపేట వ్యవసాయ ప్రాథమిక సొసైటీ అక్రమాలపై విచారణ జరగదా!?

- కోట్ల రూపాయల అక్రమాలపై పెదవి విరపని సంఘ సీఈవో
- అధికారులకు అక్రమంగా ముడుపులు ఏమన్నా అందుతున్నాయా
- సీఈవో చిట్టే రవి వెనుక ఉన్న ఆ అధికారి ఎవరు?: తోగరు చెన్నారెడ్డి



**తొలి అక్షరం/చెన్నారావుపేట, అక్టోబర్ 9:** బుధవారం చెన్నారావుపేట మండల కేంద్రంలో ని ఏర్పాటు చేసిన విలేకరులసమావేశంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘ మాజీ చైర్మన్ తొగరు చెన్నారెడ్డి మాట్లాడుతూ..చెన్నారావుపేట ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘ సీ.ఈ.ఓ చిట్టే రవి పై విచారణ జరపడానికి ఎందుకు భయం? కోట్ల రూపాయల అవినీతి జరిగిందని పలుపేపర్లో వచ్చినప్పటికి కనీసం స్పందన కరువు అసలు ఏం జరుగుతుంది?చెన్నారావుపేట ప్రాథమిక వ్యవసాయ సంఘ సొసైటీలో? సంబంధిత అధికారు లకు ఎందుకు విచారణకు సహకరించడం లేదు ఏమన్నా అక్రమాలపై ముడుపులు అందుతున్నాయా? లేదంటే మరే ఇతర అధికారుల బలం,అభయస్తం ఉందా? ఉంటే ఆ అధికారి ఎవరు? అసలు తనిఖీలు ఎందుకు నిర్వహించడం లేదు? అదేవిధంగా అమాయకపు రైతుల సొమ్ము కాజేయడంలో అధికారులు భాగస్వాములై ఉన్నారా? అనే అనుమానాలకు దారి తీసే విధంగా వారి ప్రవర్తన ఉంది గత ఐదు సంవత్సరాల నుంచి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో జమ చెల్లింపులు ఆదాయము ఆదాయాలు సుమారు 10 కోట్ల మీద ఉంటుందని అది అందరికీ తెలిసిందే నని అయితే దానిలో ఎన్నో అవకతవకలు ఉన్నాయని పలుమార్లు పలువురు వ్యక్తులు దానిపై ఎన్నిసార్లు ఫిర్యాదు చేసిన అధికారులు ఇప్పటివరకు స్పందించకపోవడం చాలా బాధాకరం అయితే అధికారులు ఇప్పటివరకు స్పందించకపోవడం తీరుపై సభ్యత్వం కలిగిన రైతులు ఆందోళనకు గురికావలసి వస్తుంది నిజంగానే అధికారులకు ముడుపులు అంది ఉంటాయని అందుచేతనే దీనిపై కన్నెత్తి కూడా చూడడం లేదని వారు వాపోతున్నారు కాబట్టి ఇకనైనా వారు స్పందించి అక్రమాలకు ఈ విచారణ జరిపించాలని లేదంటే చెన్నరావుపేట లో రైతుల పక్షాన ఉద్యమం చేస్తామని తొగరు చెన్నారెడ్డి తెలియజేశారు.

## ఉప్పరగూడెంలో ఘనంగా దేవి నవరాత్రుల ఉత్సవాలు



**తొలి అక్షరం/పెద్దవంగర అక్టోబర్ 09:** విజయదశమి సందర్భంగా ఏడవ రోజు దేవి నవరాత్రులలో భాగంగా బుధవారం మండలంలో ఉప్పరగూడెం గ్రామంలో కొలువై ఉన్న శ్రీరాములవారి దేవాలయంలో అమ్మవారిని వైభవంగా నిర్వహిస్తున్న. తెలంగాణ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 216000 డబ్బులతో అలంకరించారు. సగర సంఘం ఆధ్వర్యంలో మాహ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సభ్యులు మాట్లాడుతూ.ప్రతి సంవత్సరం దేవీ నవరాత్రులు ఏర్పాటు చేస్తున్నాం. గ్రామ ప్రజలు సుఖసంతోషాలతో ఆరోగ్యంగా పడి పశువు పంటలతో సంతోషంగా ఉండాలని అమ్మవారిని వేడుకుంటున్నాం.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ దుంపలా జమున.సమ్మయ్య, యూత్ అధ్యక్షుడు నీలం సాంబయ్య,దుంపల అశోక్, గౌరవ అధ్యక్షుడు బైన అనిల్, ఉపాధ్యక్షుడు శ్రీనివాస్, కార్యదర్శి విష్ణు,కోశాధికారి ముస్కు అశోక్,యూత్ సభ్యులు కోలుగురి సోమయ్య, ముస్కు అశోక్ రెడ్డి దుంపల సురేష్, మహిపాల్ గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## మానవత్వం చాటుకున్న తోటి ఉపాధ్యాయులు

- మరణించిన ప్రధానోపాధ్యాయుడి కుటుంబానికి లక్ష రూపాయల చెక్ అందజేత



**తొలి అక్షరం/డోర్నకల్/మరిపెడ, అక్టోబర్ 9:** మహబూబాద్ జిల్లా మరిపెడ ప్రాథమిక పాఠశాల ఇటీవల మరణించిన యల్.యఫ్.యల్ ప్రధానోపాధ్యాయులు బానోత్ హరి చిత్రపటానికి పిఆర్టీయూ మరిపెడ మండల శాఖతో కలిసి నివాళి అర్పించి,వారి కుటుంబ సభ్యులకు, పిఆర్టీయూ సంక్షేమ నిధి నుండి లక్ష రూపాయల చెక్కును జిల్లా సంఘ అధ్యక్షులు సంకా బద్రి నారాయణ,ప్రధాన కార్యదర్శి మిర్యాల సతీష్ రెడ్డి చేతుల మీదుగా అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా సంకా బద్రీనారాయణ మాట్లాడుతూ పిఆర్టీయూ రాష్ట్ర సంఘ అధ్యక్షులు పింగళి శ్రీపాల్ రెడ్డి ఉపాధ్యాయుల సంక్షేమం కోసం క్రియాశీల సభ్యులు ఏదైనా కారణం చేత మరణిస్తే వారి కుటుంబాలకు లక్ష రూపాయలు ఇవ్వాలని తలంపుతో ఏర్పాటు చేసిందే ఈ సంక్షేమ నిధి అని అన్నారు. అనారోగ్యంతో మరణించిన బానోత్ హరి ఆత్మకు శాంతి చేకూరాలని వారి కుటుంబ సభ్యులకు భగవంతుడు మన ధైర్యం కల్పించాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో పిఆర్టీయూ మండల శాఖ అధ్యక్షులు కీసర రమేష్ రెడ్డి,ప్రధాన కార్యదర్శి లింగాల మహేష్ గౌడ్,మాజీ మండల శాఖ అధ్యక్షులు వెరమరెడ్డి నర్సిరెడ్డి, గుగులోత్.వెంకన్న, మరిపెడ సముదాయ పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఈ అనంతరావు,సంఘ బాధ్యులు దోమల .లింగయ్య, సునీల్, కరుణాకర్,సరోజ,సృజన, జి.వెంకన్న, గుండ్ల. వెంకన్న,యాదగిరి,రవి,మంగీలాల్,నామా,నగేష్,రాంజీ, వెంకటేశ్వర్లు,వీరన్న తదితరులు పాల్గొన్నారు.

## తక్కువ సమయంలోనే ఎక్కువ ప్రజల ఆదరణ పొందిన కాసం షాపింగ్ మాల్.....

**తొలి అక్షరం/తొర్రూర్ రూరల్, అక్టోబర్ 9:** తొర్రూర్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన కాసం షాపింగ్ మాల్ అనతి కాలంలోనే ప్రజల ఆదరణ చురగున్నది దసరా పండుగ సందర్భంగా అతి తక్కువ ధరలతో ప్రజలకు అందుబాటులో ఉండడం ప్రజలు ఎక్కువ సంఖ్యలో షాపింగ్ చేయడం జరుగుతు ంది ఈ అవకాశాన్ని కల్పించిన కాసం షాపింగ్ మాల్ యాజమాన్యం ప్రజల మనసును చురగొన్నది




## వరంగల్ జిల్లా టఫ్ అధ్యక్షుడిగా నందగిరి రజనీకాంత్



**తొలి అక్షరం/నర్సంపేట, అక్టోబర్ 9:** నర్సంపేట నియోజకవర్గం ఖానాపురం మండలం బుధరావుపేట గ్రామానికి చెందిన నందగిరి రజినీకాంత్ ని ఉద్యమకారులఫోరం (టఫ్) వరంగల్ జిల్లా అధ్యక్షునిగాఎంపిక చేసినట్టు రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ సీమ శ్రీనివాస్ ప్రకటించి నియామకపత్రాన్ని అందించారు. బుధరావుపేట గ్రామానికి చెందిన నందగిరి సత్తయ్య శశిరేఖల రెండవ కుమారుడైన నందగిరి రజినీకాంత్ వరంగల్ కాకతీయ విశ్వవిద్యాలయంలో 2002 నుండి 2007 వరకు ఎమ్మె ఎంపీల్ పూర్తిచేసి పట్టబద్రుడై ,బీఈడీ దేవరకొండ లో పూర్తిచేసి కాకతీయ విశ్వవిద్యాలయంలో 2011 లా పూర్తి చేసి బుధరావుపేట లయోలా పాఠశాలలో హెచ్ఎం గా విధులు నిర్వహిస్తు గ్రాడ్యుయేట్ అసోసియేషన్ అధ్యక్షులుగా సేవలందిస్తు నర్సంపేట పట్టణంలో వివిధ కాలేజీలలో లెక్చరర్ గా జీవితాన్ని ప్రారంభిస్తు, నర్సంపేట న్యాయస్థానంలో న్యాయ వాదిగా ప్రాక్టీస్ చేస్తూ తెలంగాణ ఉద్యమానికి ఆకర్షితుడై ప్రత్యేక రాష్ట్ర ఉద్యమంలో నేను సైతం అంటు బుధరావుపేట గ్రామంలో అన్ని పార్టీల ఆధ్వర్యంలో జెఏసిని స్థాపించి దానికి అధ్యక్షత వహిస్తూ 50 రోజుల పాటు దీక్ష శిబిరాలను ఏర్పాటు చేయడం జరిగినది. అంతేకాకుండా తెలంగాణ ఉద్యమాన్ని దశదిశలా వ్యాప్తి చేయుటకు,నర్సంపేట నాన్ పొలిటికల్ జేఏసీ లో అంబటి శ్రీనివాస్ నేతృత్వంలో చేరి ఖానాపురం మండల జేఏసీ చైర్మెన్ గావిధులు నిర్వహిస్తూ,తెలంగాణ ఉద్యమము ఉవ్వెత్తున ఎగిసి పడుతున్న సందర్భంలో, రాష్ట్రస్థాయిలో హైదరాబాదు అసెంబ్లీ ముట్టడి కార్యక్రమానికి సాగరహారం విజయవంతానికి ఇలా అనేక సదస్సులకు హాజరవుతు తెలంగాణ ఉద్యమంలో ఒక కీలక భూమిక పోషించినాడు.తెలంగాణ రాష్ట్రం సిద్ధించేదాకా అలుపెరుగని పోరాటపటిమను ప్రదర్శించినాడు. నాడు తెలంగాణ ఉద్యమం కొరకు పనిచేసిన రజినీకాంత్ ని ఉద్యమకారుల సంక్షేమం కొరకు మరో పోరాటానికి నాంది కావాలనే ఉద్దేశంతో వరంగల్ జిల్లా టఫ్ అధ్యక్షునిగా ఉద్యమకారుల ఫోరం నియమించడం జరిగినది. తనకిచ్చిన బాధ్యతను ఉద్యమకారుల సంక్షేమం కొరకు ఒక గొంతుకై సేవలను అందిస్తానని, రాష్ట్ర అధ్యక్షుడు సీమ శ్రీనివాస్ కి రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు పోతూ జ్యోతి రెడ్డికి వారి బృందానికి రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఆకుల సాంబరావుకి మరియు రాష్ట్ర నాయకత్వానికి మరియు వివిధ జిల్లాల నాయకత్వానికి నందగిరి రజనీకాంత్ కృతజ్ఞతలు తెలిపారు.

## కాంగ్రెస్ పార్టీ వీరాభిమానికి సన్మానం చేసిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి....



**తొలి అక్షరం/తోరూర్ రూరల్, అక్టోబర్ 9:** పాలకుర్తి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ అనుమాండ్ల ఝాన్సీ రెడ్డి కాసం షాపింగ్ మాల్ లో ఓపెనింగ్ సందర్భంగా గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఉండగా త్వరగా కోలుకోవాలని పాలకుర్తి లక్ష్మీనరసింహస్వామి ఆలయం మెట్లు మోకాళ్లపై ప్రదక్షణ చేసిన కాంగ్రెస్ నాయకుడు తండా రవి యాదవ్ ని పాలకుర్తి నియోజకవర్గం శాసన సభ్యురాలు మామిడాల యశస్విని రెడ్డి అభినందించి శాలువాతో సన్మానం చేశారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పార్టీకి ఎనలేని సేవలు అందించిన మీరు పూజ ఎలా చేసిన పుణ్యం పుణ్యానికి ఝాన్సీ రెడ్డి త్వరగానే కోలుకున్నారని అన్నారు ఈ కార్యక్రమంలో హనుమాన్ల తిరుపతి రెడ్డి, గంజి విజయపాల్ రెడ్డి, తోరూర్ వర్కింగ్ ప్రెసిడెంట్ మేకల కుమార్ యాదవ్, ఎస్టీ సేల్ అధ్యక్షులు జాటోత్ రవి, యువజన నాయకులు అభిరామ్ నాయక్, పెద్దవంగర మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తోటకూర శ్రీనివాస్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ప్రభుత్వం ఆరు గ్యారెంటీలను అమలు చేయాలి.....

- సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు ఆలకుంట్ల సాయన్న.....

**తొలి అక్షరం/తోరూర్ రూరల్, అక్టోబర్ 9:** కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో హామీ ఇచ్చిన విధంగా 6 గ్యారంటీలను అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం రైతు రుణమాఫీలో రైతులను ఇబ్బంది గురి చేస్తున్నారని, హామీలను ప్రభుత్వం ఆశ చూపి ఎన్నికల్లో లబ్ధి పొంది 2, లక్షల రెండు లక్షల బ్యాంకు రుణమాఫీ మాఫీ కాలేదు జూన్ సమయంలో రైతులకు రైతు భరోసా సాయాన్ని మొండిసే చూపిన ప్రభుత్వంఅదేవిధంగా జూన్ జూలై కాలంలో రైతులు పెట్టుబడి సాయం చెందక ప్రభుత్వం మోసపూరితంగా చేసిందని గ్రామీణ ప్రాంతం రైతులు దుయ్యపడ్డారుప పెన్షన్ 6000 వికలాంగులకు ఇస్తానని 4000 వృద్ధులకు ఇస్తానని పూసే లేదు అదేఊసే లేదు అదే విధంగా నేటి వరకు రైతు భరోసా కొద్ది రోజుల్లో పంట కాలము వచ్చేసింది నేటి వరకు ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయబోగా గృహిణిలో ఉంటున్నమహిళలకు 2500 ఇస్తానని మహిళలను మభ్య పెట్టడం జరిగిందిఇవి ఆశ చూపి ప్రజలను మభ్య పెట్టడం జరిగింది అదేవిధంగా గత రబీ కాలంలో 500 రూపాయలు కింటాకు బోనస్ వాగ్దానం చేసి ఎండాకాలం పంటను దాటవేసింది ఇప్పుడు వ్యవసాయ శాఖ మంత్రి ఈ సీజన్ కాలంలో బోనస్ అందజేస్తామని ప్రకటన మీద ప్రకటనలు చేస్తున్నారు దీని విషయంలో సిపిఎంఎల్ న్యూడెమొక్రసీ జిల్లా నాయకులు ఆలకుంట్ల సాయన్న మండిపడ్డారు ఎన్నికల ముందు జనాన్ని మభ్యపెట్టి దాటవేసిన పరిస్థితి రైతులు అనేకమంది రోడ్ల మీదికి రావడం జరిగింది ఇదే పరిస్థితి ఉంటే ప్రజా ఉద్యమాలు తీవ్రం చేస్తూ రైతాంగాన్ని ప్రజా ఉద్యమాల్లో ముందుకొచ్చి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిలదీసే పరిస్థితికి వచ్చేసింది ఇప్పటికైనా ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి రైతులను అర్థం చేసుకొని ఇచ్చిన మాటను నిలబెట్టుకోకపోతే తీవ్ర పరిణామాలు ప్రజలు చూపిస్తారని చెప్పి తెలియజేస్తున్నాం ఈ కార్యక్రమంలో లింగాల లింగ చారి వల్లపు చిన్న సాయిలు బొంతు దేవేందర్ శ్రీకాంత్ యాకన్న తదితరులు పాల్గొన్నారు పాల్గొన్నారు.



## చదువు కోసమే చదువంటే ఎందుకు ఆ చదువంటా ?



తొలి అక్షరం/ఇనుగుర్తి, అక్టోబర్ 9:

లోకం పోకడ చూపు "చదువు"
లోకజ్ఞానం నేర్పు "చదువు"
అజ్ఞాన అందకారం
రూపుమాపు "చదువు"
జీవితానికి
స్వంత "దారి" వేయు "చదువు"
చదువు పరమావధి
సర్కారు నౌకరంటే
ఆ చదువు వ్యర్ధం
ఆ కష్టానికి లేదు అర్ధం.
"సర్కారు" ఉద్యోగం
ఎంతమంది"కీ"యగలదు.
సంపద సృష్టించే మార్గం
ఏ నాయకుడు చూపగలడు.
చదువుకు ఉద్యోగం
చివరి మెట్టు కాదు.
ఉపాదికి చదువు
తొలిమెట్టంటే తప్పులేదు.
చదువంటే "సమయస్పూర్తి" నేర్పేది.
ఉపాయం ఉపాధి కల్పిస్తుంది.
ఉపాయం ఉన్నోడు ఉపవాసం పండబోడు.
ఉపవాసం ఉపాధిని సాదిస్తుంది.
ఎండిపోని "నదులు"
"విశ్వ"విద్యాలయాల "గదులు"
ప్రతి సంవత్సరం పారుతుండు
నిరుద్యోగ సముద్రం నిండు.
దిగిపోయే ఉద్యోగులు "వేలల్లో"
ఎగుమతి "పట్టాదారులు" "లక్షల్లో"
నిరుద్యోగ "సమస్య"
నిండుగా పారుతున్న "నది".
"ఎండే" కాలం ఉండదు.
పరిపక్వత చెందిన వారే
"పట్టభద్రులు".
స్వయం ఉపాధీ పొందిన వారే
సుఖ జీవన సంపన్నులు.
సాటి వారి నోటికింత పెట్టగలరు.
సంఘంలో "దర్జా"గా బ్రతుక గలరు.

– మీ ..... రాజిరెడ్డి శీలం(ఇనుగుర్తి)

## దొడ్డా శేషగిరిరావుకి నివాళు లర్పించిన ఎమ్మెల్యే జారె

తొలి అక్షరం/దమ్మపేట, అక్టోబర్ 9: దమ్మపేట మండలంతాటి సుబ్బన్నగూడెం గ్రామంలో అనారోగ్య సమస్యతో మరణించినతాటి సూరిబాబు భౌతిక కాయానికి పూలదండ వేసి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించి సానుభూతి తెలిపారు. అనంతరం మొద్దులగూడెం గ్రామంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు దొడ్డా శేషగిరిరావు అనారోగ్యంతో మరణించగా వారి పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళి అర్పించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. అలాగే శ్రీరామపురం గ్రామంలో కంభంపాటి వెంకటేశ్వరరావు అనారోగ్యంతో మరణించగా భౌతిక కాయాన్ని సందర్శించి నివాళులు అర్పించి వారి కుటుంబాన్ని పరామర్శించి సానుభూతి తెలిపారు.మండల కాంగ్రెస్ నాయకులు స్థానిక నాయకులు గ్రామ కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.



## ఎరువుల గోదాములను తనిఖీ చేసిన అధికారులకు, రైతులు ఆధార్ కార్డు తప్పనిసరిగా తీసుకురావాలి



తొలి అక్షరం/కేసముద్రం, అక్టోబర్ 9: కేసముద్రం మండల కేంద్రంలో మహబూబాబాద్ డివిజన్ సహాయ వ్యవసాయ శాఖ సంచారకులు, అజ్మీర శ్రీనివాసరావు మండల వ్యవసాయ అధికారి బి వెంకన్న తో కలిసి కేసముద్రం మండలంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ధనసరి ఎరువుల గోదాము సెంటర్లు, కేసముద్రం,ధనసరి, పెనుగొండ సెంటర్లను తనిఖీ చేసి, ఎరువులకు సంబంధించినటువంటి స్టాక్ రిజిస్టర్లు, ఇన్వైసులు, ఈపాస్ మిషను, గోడం పాయింట్లు పరిశీలించడం జరిగింది, వారు మాట్లాడుతూ, ప్రతి ఎరువుల డీలరు, విధిగా స్టాక్ రిజిస్టర్ మైంటైన్ చేయాలని, స్టాక్ రిజిస్టర్ తో సమానంగా గోడౌన్ బ్యాలెన్స్ మరియు, ఈపాస్ మిషన్ బ్యాలెన్స్ సమానంగా ఉండే విధంగా మైంటైన్ చేయాలని వారు కోరారు, రైతులకు ఆధార్ కార్డు మీద మాత్రమే, ఎరువులను సరఫరా చేయాలని, రైతులు తమకు కావలసిన ఎరువుల కోసం, సొసైటీ సెంటర్లను గాని, ఎరువుల షాపులను, ఆగ్రో రైతు సేవ కేంద్రాలు గాని, వచ్చినప్పుడు తప్పకుండా వారి యొక్క ఆధార్ కార్డు తీసుకువెళ్లి, తమకు కావలసిన ఎరువులను తీసుకోవాలని వారు కోరారు, అదేవిధంగా వానాకాలం సీజన్ కు కు సరిపోయే విధంగా యూరియా మరియు ఇతర ఎరువుల నిల్వలు , ప్రాథమిక వ్యవసాయ సంఘాలలో, ఆగ్రో రైతు సేవ కేంద్రాలలో, డీలర్ షాపుల వద్ద అందుబాటులో ఉన్నాయి కాబట్టి, రైతులు ఎవరు ఆందోళన చెందవద్దని వారు కోరారు. ప్రతి డీలరు షాప్ లో ఉన్నటువంటి అన్ని రకాల కంపెనీ ప్రిన్సిపల్ సర్టిఫికెట్స్, ఓ ఫార్మ్స్, పురుగుమందులు మరియు ఎరువుల లైసెన్స్ లో పొందుపరచుకోవాలని కోరారు, డీలర్లు ఎవరైనా కొత్తగా గోదాములు తీసుకున్నట్లయితే, అట్టి గోడౌను, ఎరువుల మరియు పురుగు మందుల, విత్తన లైసెన్స్ లో, నమోదు చేసుకోవాలని వారు కోరారు, ప్రతి డీలరు వారి వద్ద ఉన్నటువంటి ఎరువుల నిల్వలను ప్రతిరోజు మండల వ్యవసాయ అధికారికి తెలియజేయాలని వారు కోరారు, ఎవరైనా డీలరు, నియమం నిబంధన ఉల్లంఘించినట్లయితే, ఎరువుల చట్టం 1985 ప్రకారం మరియు శాఖపరమైన చర్యలు తీసుకుంటామని వారు కోరారు.మండల వ్యవసాధికారి కేసముద్రం బి వెంకన్న , పి ఎస్ ఎస్ సీఈఓ గోపాల మల్లారెడ్డి ,వ్యవసాయ విస్తరణ అధికారులు, సాయి చరణ్, రాజేందర్లు పాల్గొన్నారు. కోరారు.

# నర్సంపేట డివిజన్ స్థాయి జర్నలిస్టుల సమావేశం

**- జర్నలిజం కత్తి మీద సాము లాంటిది - జర్నలిస్టులు విలువలతో పని చేయాలి - జర్నలిస్టులో ఐక్యమత్తంగా అవసరం - నికార్సయిన జర్నలిజం మీ విలువ పెంచుతుం - అడ్ హక్ అధ్యక్షుడు కాసర్ల నరసింహారెడ్డి**



తొలి అక్షరం/నర్సంపేట, అక్టోబర్ 9: వరంగల్ జిల్లా నర్సంపేట పట్టణంలో డిజిటల్ విలేకరులు సమావేశం ఏర్పాటు చేసుకోవడం జరిగింది.ఈ సమావేశంలో నర్సంపేట పట్టణం డివిజన్ గాను ఆడ్ హక్ చైర్మన్గా ఆదాబ్ హైదరాబాద్ రిపోర్టర్ కాసర్ల నరసింహారెడ్డిని మరియు సభ్యులుగా ఇదే నిజం రిపోర్టర్ ఇంగోలి అశోక్ రావు ను, తెలంగాణ కేసర్ రిపోర్టర్ గాధ గోని రవిని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. అనంతరం నూతన చైర్మన్ కాసర్ల నరసింహారెడ్డి మాట్లాడుతూజర్నలిజం కత్తి మీద సాము లాంటిదని,విలువలతో కూడిన జర్నలిజం అవసరమని , జర్నలిస్టులకు విలువలు ముఖ్యమని, విలువలతో కూడిన జర్నలిజాన్ని నేటి సమాజం కోరుకుంటుందని, నిజాయితీగా నిష్పక్షపాతంగా జర్నలిస్టులు తన పాత్రను నిర్వర్తించాలన్నారు. జర్నలిస్టులకు నైతిక విలువలతో పాటు సమాజంపై అవగాహన ఉండాలని, మంచి కథనాలు రాసినప్పుడే జర్నలిస్టుగా గుర్తింపు లభిస్తుంది అన్నారు. ఈ మధ్యకాలంలో కొంతమంది జర్నలిస్టులు స్వలాభం కోసం తమ అభివృద్దే ధ్యేయంగా పనిచేస్తూ, మిగతా వారిని చులకనగా చూస్తున్నారని, అది మంచి పద్ధతి కాదని అన్నారు. ప్రతి ఒక్క విలేఖరి ఆ సంస్థ నిబంధనల మేరకు నడుచుకోవాల్సి ఉంటుందని, ఇక్కడ మాత్రం జర్నలిస్టులంతా ఒకే కుటుంబం లాగా ఉండాలన్నారు. మన మధ్య బేధాయప్రాయాలు ఉంటే మనమే మాట్లాడుకుని పరిష్కరించుకోవాలని రాబోవు జర్నలిస్టులకు ఆదర్శంగా ఉండాలన్నారు. సమాజంలోని అసమానతలను వెలికి తీయడమే కాకుండా సమాజ శ్రేయస్సు కోసం పాటుపడాలని అన్నారు. మన సమస్య ఏదైనా సంఘటితంగా పోరాడాలని మన సమస్యల పట్ల మనమే ఐక్యమత్యంగా ఉండి సాధించుకోవాలన్నారు. సభ్యులుగా ఎన్నికైన గాధగోని రవి, ఇన్గోలి అశోక్ రావులు మాట్లాడుతూ భవిష్యత్తులో కార్యచరణ రూపొందించుకొని ప్రతి ఒక్క జర్నలిస్టు ఆదర్శంగా తన వృత్తికి న్యాయం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో నర్సంపేట వివిధ పత్రికల ఆర్సీలు మేదరబోయిన శ్రీనివాస్ ,కుంటమల్ల అరవింద్, మురళీధర్, రంజాన్, అశోక్ రావు, వెంకట్ నారాయణ, శ్రీనివాస్, జేల్లా నరేష్, నరేష్ , సుమంత్,వీరభద్రం ,కార్తీక్ ,శ్రీకాంత్ బేతం అఖిల్, సురేష్, సుధాకర్, రమేష్ ,మహేష్ వివిధ మండలాల రిపోర్టర్లు పాల్గొన్నారు.

# ఎగ్జిట్ పోల్స్, వాస్తవ ఫలితాలు

**- ఫెడరేషన్ ఆప్ ఎల్పీజీ డిస్ట్రిబ్యూటర్ ఆఫ్ ఇండియా జాతీయ అధ్యక్షుడు పింగళి వెంకటేశ్వరరావు**



తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(సైదులు),అక్టోబర్9: హర్యానాలో బీజేపీ అద్భుత విజయం అన్ని ఎగ్జిట్ పోల్స్‌ను తుంగలో తొక్కింది.ఇలాంటి ప్రీ రిజల్ట్ ఎక్సర్‌సైజ్ లో సరైన విశ్లేషణ ఉండదు.జమ్మూ కాశ్మీర్‌కు సంబంధించి ఎగ్జిట్ పోల్స్ కూడా చాలా తక్కువగా ఉన్నాయి.ఎన్నికలకు ముందు అనంతర ఎగ్జిట్ పోల్‌లు వరుసగా ఓటర్ల స్వేచ్ఛా సంకల్పం మానసిక ప్రశాంతతను దెబ్బతీస్తున్నందున, ఆరోగ్యకరమైన ప్రజాస్వామ్య ప్రయోజనాల దృష్ట్యా వాటిని నిషేధించడాన్ని భారత ఎన్నికల సంఘం పరిగణించవచ్చు.ప్రజలు ఆనాటి ప్రభుత్వంపై దాని నాయకునిపై పూర్తి విశ్వాసాన్ని కలిగి ఉన్నారు.పోల్ ఫలితాలు అ ప్రధాన జాతీయ పార్టీలు,భారత జాతీయ కాంగ్రెస్,భారతీయ జనతా పార్టీలకు అలాగే సైఫాలజిస్టులకు ఆశ్చర్యం కలిగించింది.సైఫోలజీ దాని మునుపటి ఆకర్షణను కోల్పోయింది.గత రెండు మూడు ఎన్నికల్లో సైఫాలజిస్టుల అంచనాలు తారుమారయ్యాయి.ఇటువంటి అంచనాలకు కారణం అనేక వ్యక్తిగత కారణాలు ఆసక్తులు కావచ్చు.ఏ ముగింపులోనైనా పొరపాటు లేదా తప్పు ఉండవచ్చు, ఓటింగ్ మిషన్లను ట్యాంపరింగ్ చేసే అంశంపై మాత్రమే ఆపాదించాల్సిన అవసరం లేదు.ఒకవేళ అవకాశమున్నప్పటికీ చాలా మంది బాధ్యత గల వ్యక్తులు పాల్గొన్నప్పుడు అది ఇటువంటి దుశ్చర్య సాధ్యమా కాదా అనే ప్రశ్న ఉత్పన్నమౌతుంది.ఎక్కువ శాతం ఈ చర్యకు ఎవరూ సాహసించరని,ఎవరైనా ప్రయత్నిస్తే అనర్థాలకు దారి తీస్తుంది.ఖచ్చితంగా అది బూమరాంగ్ అవుతుంది.అందుకు ఉదాహరణ టిటిడి ప్రసాదాల లడ్డూ సమస్య.ఒక ప్రధానమంత్రిపై విశ్వసనీయత, సామర్థ్యంపై నమ్మకం తప్పక ఉండాల్సిన అవసరముంది.

## అవని వారధి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మంద విక్రమ్‌కు సేవా అవార్డు ప్రధానం




తొలి అక్షరం/కేసంద్రం, అక్టోబర్ 9: అవని వారిది చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో విజయదశమి సందర్భంగా సేవ భావంతో సమాజాభివృద్ధికి తోడ్పాటు అందించే వారికి దసరా పురస్కారం – 2024 ను ప్రధానం చేయడం జరిగింది.హైదరాబాదులోని శ్రీ త్యాగరాయ గానసభ ఆడిటోరియంలో జరిగిన ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ జిల్లా కేసముద్రం మండలం ఉప్పరపల్లి గ్రామానికి చెందిన మంద విక్రమ్ కు విద్యారంగ,సామాజిక రంగాలలో సమాజాభివృద్ధికి తన తోడ్పాటును అందిస్తున్న సందర్భంగా ఈ అవార్డు ప్రధానం చేయడం జరిగిందనీ ట్రస్ట్ ఛైర్మన్ నర్సింగ్ గౌడ్ తెలిపారు.అనంతరం మంద విక్రమ్ మాట్లాడుతూ ఈ అవార్డు రావడం చాలా ఆనందంగా ఉందని,ఈ సందర్భంగా ట్రస్ట్ ప్రెసిడెంట్ పరమేశ్వరి,నిర్వాసితులకు కృతజ్ఞతలు తెలియజేసారు.

## బాధితులను అదుకోవటమే లక్ష్యంగా...

**- జిల్లా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎడళ్ళ యాదవ రెడ్డి ..**

**- రావిరాల వరద బాధితులకు చీరల పంపిణీ..**



తొలి అక్షరం/నెల్లికుదురు,అక్టోబర్ 09:వరద బాధితుల ను ఆదుకోవటమే లక్ష్యంగా ప్రభుత్వ ,స్వచ్ఛంద సంస్థల పరంగా సహాయంను అందించుటకు కృషి చేస్తూన్నట్లు జిల్లా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎదళ్ళ యాదవ రెడ్డి అన్నారు.బుధవారంమహబూబాబాద్ ఎమ్మెల్యే భూక్య మురళి నాయక్ ఆదేశానుసారం మండలంలోని రావిరాల గ్రామంలో వరద బాధితుల కోసం చీరల పంపిణీ కార్యక్రమంలో నిర్వహించారు. బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎదళ్ళ యాదవ రెడ్డి ఈ సందర్భంగా మాట్లాడుతూ,రావిరాల గ్రామం లో వరద బాధితులకు చీరలు పంపిణీ చేసిన మదన తూర్తి మాజీ సర్పంచ్ వల్లబోజు వెంకటేశ్వర్లు ,రాజ సులోచన దంపతులను అభినందిస్తూ, బాధితులను ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడం కోసం దాతలు ముందుకు రావాలని, రావిరాల గ్రామంలో పకృతి విపత్కర పరిస్థితుల్లో నష్టపోవడం,అట్టి నష్ట పోయినా వారిని ప్రభుత్వ పరంగా ఆదుకోవడం కోసం స్థానిక ఎమ్మెల్యే మురళీ నాయక్ సహాయ సహకారాలు తీసుకొని వారిని ఆదుకోవడంకోసం కృషి చేయడం జరుగుతుందన్నారు. వరద బాధిత కుటుంబాలకు 220 చీరలు పంపిణీ చేయడం జరిగిందన్నారు.ఈకార్యక్రమంలవల్లబోజు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ విపత్తులు రావడం బాధాకరం. పండుగ సమయంలో ప్రతి ఒక్కరి కుటుంబాల్లో ఆనందం చూడడం మాకు చాలా ఆనందంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గొల్లపల్లి ప్రభాకర్ గౌడ్ మాజీ జెడ్పిటిసి హెచ్ వెంకటేశ్వర్లు జిల్లా నాయకులు నాగరాజు రావిరాల గ్రామ పార్టీ అధ్యక్షులు బండపల్లి కృష్ణమండల కాంగ్రెస్ అధికార ప్రతినిధి మట్ట వెంకటరెడ్డి దేశబోయిన ముత్యాలుజీలకర్ర యాలాద్రివెంకన్న, జనార్ధన కొక్కు జగ్జీవన్, మౌలానా,నిదానపల్లి ప్రవీణ్ జగన్ గౌడ్,పిట్టల మురళి ముదిరాజ్ ,పయ్యాల బిక్షం, మండల కాంగ్రెస్ నాయకులు,గ్రామ కాంగ్రెస్ కార్యకర్తలు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# మహాలక్ష్మి అవతారంలో అమ్మవారు

**- బీరోలు గ్రామంలో దుర్గామాత ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం**





తొలి అక్షరం/తిరుమలయపాలెం, అక్టోబర్ 9: దుర్గమ్మ వారు శ్రీ మహాలక్ష్మి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు ఈ సందర్భంగా మా గ్రామంలో ఉన్న ఉన్న అమ్మవారిని దర్శించుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు అమ్మవారికి నుంచి మొదలుకొని నూతన కరెన్సీ నోట్లతో వివిధ రూపాల్లో మలిచి మండపంలో అలంకరించారు చాలా మందితో భవాని దీక్షని ( మాల) స్వీకరించి అత్యంత నిష్టగా అమ్మవారి కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.అమ్మవారిని ఆరాధించేందుకు శరన్నవరాత్రులు విశేషమైనవి. ఈ నవరాత్రుల్లో అమ్మవారిని 9 అలంకారాల్లో పూజించారు. ఈ సందర్భంగా తొమ్మిది రకాల నైవేద్యాలను అమ్మవారికి సమర్పించారు. ఆ క్రమంలో ఆరో రోజు అంటే.. ఆశ్వయుజ మాస శుక్ల పక్ష షష్టి రోజు.. దుర్గమ్మ వారు.. శ్రీమహాలక్ష్మి అలంకారంలో భక్తులకు దర్శనమివ్వ నున్నారు. ఆరో రోజు.. ఈ అవతారంలో భక్తులకు దర్శనమివ్వనున్న అమ్మ వారు అమ్మవారిని ఆరాధించేందుకు శరన్నవరాత్రులు విశేషమైనవి. ఈ నవరాత్రుల్లో అమ్మవారిని 9 అలంకారాల్లో పూజిస్తారు. ఈ సందర్భంగా తొమ్మిది రకాల నైవేద్యాలను అమ్మవారికి సమర్పిస్తారు. ఆ క్రమంలో ఆరో రోజు అంటే.. ఆశ్వయుజ మాస శుక్ల పక్ష షష్టి రోజు.. దుర్గమ్మ వారు.. శ్రీమహాలక్ష్మి అలంకారంలో భక్తులకు దర్శనమివ్వనున్నారు. ఈ రోజు అమ్మవారికి గులాబీ రంగు వస్త్రంతో అలంకరిస్తారు.బెల్లముతో చేసిన క్షీరాన్నాన్ని అమ్మవారికి నైవేద్యంగా సమర్పిస్తారు. ఈ రోజు అమ్మవారిని లక్ష్మీ అష్టోత్తర శతనామావళి, లక్ష్మీ అష్టకంతో భక్తులు పూజిస్తే.. విశేష ఫలితాలుంటాయని శాస్త్ర పండితులు చెప్తున్నారు. ఇప్పటికే గత ఐదు రోజులు అమ్మవారు వివిధ రూపాల్లో భక్తులకు దర్శనమిచ్చిన సంగతి తెలిసిందే. ఈ రోజు ఓం శ్రీ మహాలక్ష్మీ దేవియే నమ: అని మంత్రం చదివినా చాలు అమ్మవారు అనుగ్రహిస్తారని చెబుతున్నారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలకు చల్మెడ పరామర్శ...



తొలి అక్షరం/వేములవాడ, అక్టోబర్ 09: చందుర్తి మండలం బండపల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ కార్యకర్త కోరే మల్లేశం భార్య కోరే క్యాతమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా వారి కుటుంబ సభ్యులను, అలాగే చింతపల్లి మునీందర్ కుమారుడు కౌశిక్ కు ఇటీవల ప్రమాదంలో కాలుకు గాయం కాగా వారిని, అలాగే కార్యకర్త గసికంటి రామస్వామి అనారోగ్యంతో బాధపడుతుండగా వారిని బిఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు. పరామర్శించి సంతాపాన్ని తెలియజేశారు. వారి వెంట మండల అధ్యక్షుడు మ్యాకల ఎల్లయ్య, ప్యాక్స్ చైర్మన్ కిషన్ రావు, రమేష్ రావు, లక్ష్మణ్, చిలువేరి రవి, స్వామి, సత్తయ్య న్యాత సురేష్, గొర్రె రామస్వామి, పొక్కిలి దేవయ్య,తదితరులు ఉన్నారు.

## ముజాహిద్ పురం కాకరవాయి గ్రామ శాఖ కార్యదర్శిగా ఎన్నికైనటువంటి కామ్రేడ్

- పుల్లూరి ప్రభాకర్, వీరబోయిన నాగయ్య
- అభినందనలు వ్యక్తం చేసిన సిపిఎం జిల్లా కార్యదర్శి బండి రమేష్
- మండల కార్యదర్శి కొమ్ము శ్రీను
- జిల్లా కమిటీ సభ్యులు షేక్ బషీరుద్దిన్
- సిపిఎం మండల అధ్యక్షులు కొత్తపల్లి వెంకన్న






**తొలి అక్షరం/తిరుమలాయపాలెం, అక్టోబర్ 9:** మండలం ముజాహిద్ పురం కాకరవాయి కార్యదర్శులుగా ఎంచుకున్న సిపిఎం అధ్యక్షులు బండి రమేష్ మాట్లాడుతూ,ఎర్ర జెండా అక్కడక్కడ గ్రామాలలో కొంత వరకి సిపిఎం కి మద్దతు ఏ పార్టీ సంబంధం లేకుండానే పుట్టిన పార్టీ సిపిఎం, నిరుపేదలకు అండగా ఉండే పార్టీ మనది నిరుపేదలకి అక్కడక్కడ చాలా సమస్యలు ఉన్నాయి గ్రామాలలో అక్కడక్కడ ఉన్న సమస్యలన్నీ వెలుగులోకి తీసుకొచ్చి ఆ సమస్య తీర్చేటట్టు ప్రజలకు అనుకలంగా పనిచేయాలని గ్రామ కార్యదర్శులకు హెచ్చరించారు,భారత కమ్యూనిస్టు పార్టీ తిరుమ లాయపాలెం మండలం 9వ మహాసభ 20- 10 -20 24 ఆదివారం ఉదయం 9 గంటలకు పిండి ప్రోల్ గ్రామం నుండి జరుగునున్నది సిపిఎం రాష్ట్ర కార్యదర్శిగా పనిచేస్తున్న తమ్మినేని వీరభద్రం ముఖ్య అతిథిగా వస్తున్నారు,మండల పరిధిలో ముజాహిద్ పురం గ్రామ సిపిఎం నూతన కార్యదర్శిగా ఎన్నికైన పుల్లూరు ప్రభాకర్ ను కాకరవాయి గ్రామ శాఖ కార్యదర్శిగా ఎన్నికైన వీరబోయిన నాగయ్యలను బుధవారం మండల కేంద్రంలో గజ్జల వెంకటయ్య భవనంలో జరిగిన సిపిఎం మండల శాఖ కార్యదర్శిలు మండల కమిటీ సభలలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండి రమేష్ షేక్ బషీరుద్దిన్ సిపిఎం మండల కార్యదర్శి కొమ్ము శ్రీను పద్మనాదులు, సుధాకర్ కొత్తపల్లి వెంకన్న వెగినాటి వెంకట్రావు అభినందించి మండలంలో సిపిఎం విస్తరణ కొరకు చేయాలని తెలియజేశారు.

## పత్తి కొనుగోలు త్వరగా ప్రారంభించాలి: జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద




**తొలి అక్షరం/వరంగల్, అక్టోబర్ 9:** జిల్లా కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో బుధవారం జిల్లా మార్కెట్ అధికారి కే. సురేఖ ఆధ్వర్యంలో నిర్వహించిన సీసీఐ పత్తి కొనుగోలు జరుపుటకు ముందస్తు ఏర్పాట్లలో భాగంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, అదనపు కలెక్టర్ జి .సంధ్యారాణి, వ్యవసాయ శాఖ అధికారి అనురాధసీసీఐ డిప్యూటీ జనరల్ మేనేజర్ అరుణ్ దేవా,జిల్లా ట్రాన్సపోర్ట్ అధికారి జైపాల్ రెడ్డి వివిధ రైతు సంఘ నాయకులు ,కాటన్ ఛాంబర్ బాద్యులు వీర రావు, సంబంధిత శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలోజిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పత్తి కొనుగోళ్ల విషయం లో సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో ముందస్తు చర్యలు తీసుకోవాలని జిల్లా జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులని ఆదేశించారు.రైతు పండించిన పత్తిని కొనుగోలు ప్రక్రియలో రైతుకు నష్టం జరగకుండా చూడాలని అన్నారు.రైతు పండించిన పంటలో సన్నకారు రైతులకు కూడా లాభం జరిగేలా ,రైతు పండించిన పంటకు గిట్టుబాటు ధర వచ్చేలా చూడాలని, రైతు తను పండించిన పంట సంతృప్తి ఇచ్చేలాదిలా ఉండాలని జిల్లా కలెక్టర్ అన్నారు.పత్తి కొనుగోలు పారదర్శకంగా జరగాలని రైతు సంఘం నాయకులు కోరిక మేరకు చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ అన్నారు.వివిధ రైతు సంఘం నాయకుల అభ్యర్థన మేరకు త్వరగా పత్తి కొనుగోళ్లు ప్రారంభించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో జిల్లాలోని మార్కెట్ కార్యదర్శిలు,నర్సంపేట జి.రెడ్డి నాయక్,వరంగల్ నిర్మల,వర్ధన్న పేట శ్రీనివాస్, నెక్కొండా కృష్ణ మీనన్ రావు,కౌలు రైతుల హక్కుల నాయకుడు భీరం రాములు, అఖిల భారత రైతు కూలీ సంఘం నాయకుడు మొగిలి ప్రతాపరెడ్డి సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## నూతన రాజస్వ మండల అధికారి కార్యాలయం ప్రారంభం

- జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**తొలి అక్షరం/మంచిర్యాల,అక్టోబర్ 9:**ప్రజల సౌకర్యార్థం జిల్లా కేంద్రంలోని పోలీస్ స్టేషన్ సమీపంలో నూతన రాజస్వ మండల అధికారి కార్యాలయాన్ని ప్రారంభించడం జరిగిందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. బుధవారం మంచిర్యాల పట్టణంలోని పోలీస్ స్టేషన్ సమీపంలో మంచిర్యాల రాజస్వ మండల అధికారి కార్యాలయాన్ని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) సబావత్ మోతిలాల్, మంచిర్యాల రాజస్వ మండల అధికారి వి.రాములు, ఎ.సి.పి. ప్రకాష్ లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో ప్రజలకు వేగవంతమైన సేవలు అందించడం జరుగుతుందని, ఇందులో భాగంగా ప్రజలకు మరింత సౌకర్యవంతంగా అన్ని ఏర్పాట్లతో నూతన రాజస్వ మండల అధికారి కార్యాలయాన్ని ప్రారంభించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ పరిపాలన అధికారి పిన్న రాజేశ్వర్, తహాశిల్దార్లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## ప్రకృతి పువ్వుల బతుకమ్మ ముద్దు

- డీజే మోతలతో బతుకమ్మ పండుగ వద్దు
- తెలంగాణ కళాకారుడు నాగెల్లి మురళి



**తొలి అక్షరం/ఇనుగుర్తి, అక్టోబర్ 9:** ప్రకృతే పరమాత్మ అని నమ్మి, పూలలోనే ఆ ప్రకృతిని పూజించే సంస్కృతి సాంప్రదాయాల పండుగ మన ఆడబిడ్డల పండుగ బతుకమ్మ గౌరమ్మ గంగమ్మ అని జరుపుకునే పండుగనే మన తెలంగాణ బతుకమ్మ అద్భుతమైన జానపద సాంస్కృతిక ప్రతీక మన బతుకమ్మ పండుగ. తెలంగాణ అస్తిత్వ పతాకగా,ఆడబిడ్డల ఆత్మగౌరవ ప్రదీపికగా నిలిచే ఈ బతుకమ్మ పండుగకి పాటలే ప్రాణం, జీవం. అటువంటి పాటలన్నింటిని నేడు డీజే మోతలతో మన ప్రకృతి అందాల పూల అలంకరణ బతుకమ్మను గౌరవించకుండా బిపత్సాన్ని సృష్టించే ఎలక్ట్రానిక్ సౌండ్ బాక్సులతో నేడు ఆడ పడుచులు బతుకమ్మను ఆడుతుంటే మన తెలంగాణ బతుకమ్మ సంస్కృతి ఏమైపోవాలి.ఆలోచించండి తెలంగాణ మహిళ అడపడుచులారా వక్కేసి పువ్వేసి చందమామ ఏమేమి కాయప్పునే గౌరమ్మ, మా బంగారు బతుకమ్మనే గౌరమ్మ. తంగేడు పువ్వుల బతుకమ్మ, పల్లె పాటల ఊట బతుకమ్మ, ఘనమైన గౌరమ్మవే బతుకమ్మ, మా ఇంటి తల్లివే బతుకమ్మ, మా పాడి పంటల రాసివే బతుకమ్మ, ఉయ్యాల ఉయ్యాల బతుకమ్మ, బంతి పువ్వులతో పేర్చిన బతుకమ్మ, తంగేడు పువ్వుల నవ్వు బతుకమ్మ, చేమంతి పువ్వుల అందము బతుకమ్మ, గునుగు పువ్వుల అందం బతుకమ్మ, తామర పువ్వుల అందం బతుకమ్మ, ఒకప్పుడు గ్రామీణ ప్రాంతాల్లో పల్లె తల్లి ఒడిలో ఊరి ఆడపడుచులు అందరూ కలిసి బతుకమ్మ సంబరాన్ని చెరువు కట్టల మీద జరుపుతుంటే పట్నంలో ఉన్న ప్రతి ఒక్క మనిషి పల్లెకు పరుగున పరిగెత్తి మా ఊరిలో బతుకమ్మ మా వాడలో బతుకమ్మ ఉయ్యాలో రామ ఉయ్యాలో అనేఅమ్మలక్కల పాటల కోసం ఆడపడుచుల బతుకమ్మ రాగం కోసం ఊరంతా ఒక దగ్గర కలగలిసి చిన్న పెద్ద అనే భేదం లేకుండా కులం మతం తేడా లేకుండా బతుకమ్మ పాటలతో గౌరమ్మని నిండుగాపూజించుకుని అందరితో ఆటలాడి పాటలు పాడిన ఆ జ్ఞాపకాలు ఇప్పుడు నేడు పల్లెలో కనుమరుగుగా కనిపిస్తున్నాయి.బతుకమ్మ అంటే ప్రకృతి బతుకమ్మ అంటే పచ్చని పల్లె శిగలో కాసిన ప్రకృతి పువ్వులు కనకంబరాలు మల్లె పువ్వులు బంతి చేయమంతిపూలు ఎర్ర మందార పూలు గులాబీ పువ్వులు గోగు పువ్వులు తీరొక్క పువ్వులతో బతుకమ్మను అలంకరించుకొనిపల్లె ప్రజలందరం కలిసిగ్రామ చెరువు కట్టపైబతుకమ్మను గౌరవంగా పూజించిగంగమ్మ తల్లి ఒడిలో కలిపిన బతుకమ్మ పండుగ జ్ఞాపకాలు నేడు కనుమరుగు అవుతున్నాయి కదానాడు నేడు మన పచ్చని పల్లెలోఆనాటి జానపద బతుకమ్మ పాటలు ఎక్కడపాయె నేడు డీజేలకు అలవాటు అయ్యారు.తెలంగాణ ఆడ పడుచులందరు. ప్రకృతి పరంగా పూసే పువ్వులతో నిండుగా బతుకమ్మను గౌరవిద్దాం గంగమ్మ ఒడిలో బతుకమ్మను చేర్చుదాంప్రకృతి పువ్వుల బతుకమ్మను కాపాడుకుందాం డీజే మోతలతో జరుపుకునే బతుకమ్మ పండుగనుతీవ్రంగా ఖండిద్దాం తెలంగాణ ఆడపడుచులారామన తెలంగాణ బతుకమ్మ సంస్కృతి సాంప్రదాయాలను మనమే కాపాడుకుందాం.తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాల ప్రకృతి పువ్వుల బతుకమ్మను కాపాడుకుందాం. తెలంగాణ రాష్ట్ర అడపడుచులకు "బతుకమ్మ శుభాకాంక్షలు" తెలుపుతూ తెలంగాణ ఉద్యమ గాయకుడు మీ నాగెల్లి మురళి.. ఇనుగుర్తి..

## చిట్యాలలో ఘనంగా రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ (ఆర్ఎస్ఎస్) ఖండ పద సంచలన్ (రూట్ మార్చ్)

**తొలి అక్షరం/చిట్యాల, అక్టోబర్ 9:** రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ ఆర్ఎస్ఎస్ జయశంకర్ భూపాలపల్లి జిల్లా చిట్యాల మండల శాఖ ఆధ్వర్యంలో పద సంచలన్ మరియు విజయదశమి ఉత్సవము నిర్వహించడం జరిగింది. ఇందులో గనవేషధారనలో స్వయం సేవకులు 125 మంది పాల్గొని చిట్యాలలోని ప్రధాన వీధులలో దేశభక్తి గీతాలు పాడుకుంటూ..రూట్ మార్చ్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది, తదనంతరం హైస్కూల్ గ్రౌండ్ లో విజయదశమి ఉత్సవాన్ని నిర్వహించడం జరిగింది, దీనిలో భాగంగా ఖడ్గ పూజ మరియు ఆర్ఎస్ఎస్ శస్త్ర అయినటువంటి దండను పూజించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆర్ఎస్ఎస్ వరంగల్ విభాగ్ సంగ్ చాలక్ చిలుకమారి సంజీవ్ పాల్గొని మాట్లాడారు. ఆర్ఎస్ఎస్ అనేది సరిగా 100 సంవత్సరాల క్రితం విజయదశమి పర్వదినం నాడు మహారాష్ట్రలోని నాగపూర్ లో డాక్టర్ కేశవరావు ప్రారంభించడం జరిగిందని, ప్రస్తుతం మన దేశంలో 65 వేల గ్రామాలలో సంఘ శాఖలు నడుస్తున్నాయని, ప్రపంచంలోని 60 దేశాలలో ఆర్ఎస్ఎస్ శాఖలు నడుస్తున్నాయన్నారు. ప్రతిరోజు ఒక గంట శాఖ ద్వారా ప్రజలలో దేశభక్తి హిందూ ధర్మం పట్ల మరియు సేవాభావమును పెంపొందించుటకు ఆర్ఎస్ఎస్ కృషి చేయుచున్నదని, సరిగ్గా విజయదశమి రోజున శ్రీరాముడు రావణున్ని వధించి..ధర్మాన్ని కాపాడి..ధర్మ పాలనకు కృషి చేశాడన్నారు. రాక్షసుల యొక్క బాధలను తట్టుకోలేక దేవతలందరూ చెల్లా చెదురైపోయినప్పుడు ఆదిపరాశక్తి తల్లి దుర్గామాత దేవతలందరి యొక్క శక్తిని తనలో ఇముడుచుకొని 10 చేతులతో 10 రకాల అస్త్రాలను ధరించి మహిషాసురుని వధించడం జరిగినదని, ఆ విధముగా చెడుపై మంచికి విజయానికి గుర్తుగా విజయదశమి పండుగను హిందువులందరూ దేశంలోని అన్ని గ్రామాలలో నిర్వహించుకోవడం జరుగుతుందన్నారు. రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘం ప్రారంభమై 100 సంవత్సరాలకు వస్తున్న సందర్భముగా ఆర్ఎస్ఎస్ కార్యకర్తలు ప్రతి నాలుగు గ్రామాలకు ఒక శాఖను పెట్టి, హిందువులను ఐక్యమత్యం చేసి, భారత దేశంలో, ప్రపంచంలో మొదటి స్థానంలో నిలబెట్టాలని కోరడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఆర్ఎస్ఎస్ జిల్లా కార్యవర్గ బుర్ర సదయ్య, ఖండ సంఘచాల కనుకుల లక్ష్మారెడ్డి, వరంగల్ విభాగ్ సేవ ప్రముఖ కనుకుల చంద్రారెడ్డి, కంద సహకార్యవాహ శ్రీరాం రఘుపతి, గడ్డం వెంకటేష్, ముప్పుడోజు సాయికిరణ్, అల్లం మధుకర్, పుప్పాల సురేష్, కుడికాల శ్రీనివాస్, చిలుముల శ్రీనివాస్, చింతల సాయి వినయ్, ఆరెపల్లి శ్రీనివాస్, కనకం భద్రయ్య, బుర్ర వెంకన్న, గుండా మణికుమార్, వేల్పుల రాజు తదితరులు పాల్గొన్నారు.



## సద్దుల బతుకమ్మ ఏర్పాట్లను పరిశీలించిన చైర్ పర్సన్




**తొలి అక్షరం/పెద్దపల్లి:అక్టోబర్ 9:** తెలంగాణ ఆడపడుచులు ఎంతో సంబరంగా జరుపుకునే సద్దుల బతుకమ్మ సంబరాల్లో భాగంగా పెద్దపల్లి పట్టణంలోని మినీ ట్యాంక్ బండ్ ( ఎల్లమ్మ గుండమ్మ చెరువు) వద్ద మున్సిపల్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఏర్పాట్లను మున్సిపల్ చైర్మన్ డాక్టర్ దాసరి మమతా రెడ్డి పరిశీలించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పెద్దపల్లి పట్టణంలోని అన్ని వాడలల్లో ఆడపడుచులు ఎంతో సంబరంగా సద్దుల బతుకమ్మ వేడుకలు జరుపుకోవాలని అనంతరం మినీ ట్యాంక్ బండ్ పై గౌరమ్మను గంగమ్మ ఒడికి చేర్చడానికి అన్ని ఏర్పాట్లు సిద్ధం చేయడం జరిగిందని ట్యాంక్ బండ్ వద్దకు వచ్చే ఆడపడుచులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా మా మున్సిపల్ కౌన్సిల్ ఆధ్వర్యంలో అన్ని జాగ్రత్తలు తీసుకోవడం జరిగిందని అన్నారు. పెద్దపల్లి పట్టణ ప్రజలకు ముందస్తుగా సద్దుల బతుకమ్మ మరియు దసరా శుభాకాంక్షలు తెలియజేశారు.

## సుదర్శన హెూమంలో పాల్గొన్న ఎమ్మెల్యే..



**తొలి అక్షరం/రామగుండం,09:** రామగుండం శాసనసభ్యులు మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ మనాలి ఠాకూర్ దంపతులు రామగుండం ప్రాంత ప్రజల సుభిక్షార్ధం మరియు వారు ఎల్లప్పుడూ సుఖసంతోషాలతో అష్ట ఐశ్వర్యాలతో వర్ధిల్లాలని ఆ దేవదేవుని ప్రార్థిస్తూ, రామగుండం ప్రాంతం మరింత అభివృద్ధి చేసే శక్తిని ఆ భగవంతుడు ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ కి ఇవ్వాలని బుధవారం జరిగిన సుదర్శన హెూమంలో పాల్గొనడం జరిగింది.

## పిఆర్‌టియూ రాష్ట్రసంఘం అధ్యక్షులుగా దాసరి రఘు ఏకగ్రీవం....



**తొలి అక్షరం/గోదావరిఖని,09:** ప్రోగ్రెసివ్ రికగ్నైజ్డ్ టీచర్స్ యూనియన్ (పిఆర్ టి యూ) టి.ఎస్ రాష్ట్ర శాఖ అసోసియేట్ అధ్యక్షులు గా గోదావరిఖని పట్టణానికి చెందిన దాసరి రఘు ఏకగ్రీవంగా నియామకమయ్యారు. హైదరాబాద్ లో పిఆర్టియు రాష్ట్ర కార్యవర్గ సమావేశం అక్టోబర్ 7, 8 తేదీలలో నిర్వహించారు. ఈ సందర్భంగా పి ఆర్ టి యు టి ఎస్ రాష్ట్ర అధ్యక్షులుగా పింగిలి శ్రీపాల్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి దామోదర్ రెడ్డి లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.కాగా ఈ ఎన్నికలలో మంథని మండలంలో సూరయ్యపల్లి ( తెనుగువాడ) గ్రామం మండల పరిషత్తు ప్రాథమిక పాఠశాలలో ఎస్. జి. టి.గా విధులు నిర్వహిస్తున్న దాసరి రఘు ను రెండవసారి రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులుగా ఎన్నికైన దాసరి రఘు మాట్లాడుతూ తనను అసోసియేట్అధ్యక్షునిగా ఎన్నుకున్నందుకు గాను సహకరించిన పెద్దపెల్లి జిల్లా అధ్యక్షులు కర్రు సురేష్ ప్రధాన కార్యదర్శి గండు కృష్ణమూర్తి, మంథని మండల అధ్యక్షులు దొంతుల కుమార్,ప్రధాన కార్యదర్శి ఎర్రం రమేష్ లకు కృతజ్ఞతలు తెలిపారు.

## ఓదెల మల్లన్న ఆలయ చైర్మన్ పదవి విరమణ...



**తొలి అక్షరం/ఓదెల,09:** మండల కేంద్రంలో కొలువైన శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి ఆలయ చైర్మన్ శ్రీ మేకల మల్లేశం యాదవ్ మరియు పాలక వర్గం తో కలిసి గతం లో ఎన్నడూ లేని విధంగా ఆలయ అభివృద్ధికి ఎనలేని కృషి చేసి పదవి విరమణ పొందిన సందర్భంగా అఖిల భారత యాదవ మహాసభ పెద్దపల్లి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సందనవేని రాజేందర్ యాదవ్,ఉమ్మడి కరీంనగర్ జిల్లా మాజీ షీప్ బ్రీడర్ చైర్మన్ తమ్మడవేని ఓదెలు యాదవ్,పెద్దపల్లి మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ గుండేటి ఐలయ్య,జూలపల్లి మాజీ సర్పంచ్,సర్పంచుల ఫోరం మండల అధ్యక్షులు దారబోయిన నర్సింహా యాదవ్,తాత రాజు యాదవ్ మల్లేశం యాదవ్ ని మర్యాదపూర్వకంగా కలిసి,శాలువాతో సన్మానించి,పదవి విరమణ శుభాకాంక్షలు తెలియజేశారు.

# యానిమల్‌తో ప్రశంసలు .. విమర్శలూ ఎదుర్కొన్నా..

**- నటి తృప్తి డిమ్రి వెల్లడి**




యానిమల్' మూవీతో ఒక్కసారిగా ఫేమ్ సొంతం చేసుకున్ననటి త్రిప్తి డిమ్రి ఆ సినిమా తర్వాత ఆమెకు బాలీవుడ్‌లో వరుస అవకాశాలు దక్కాయి. తన తదుపరి చిత్రం 'విక్కీ విద్య కా వో వాలా వీడియో' ప్రమోషన్స్‌లో భాగంగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న ఆమె.. 'యానిమల్' తర్వాత తాను ఎదుర్కొన్న సవాళ్ల గురించి మాట్లాడారు. ఆ సినిమా వల్ల ఫేమ్ మాత్రమే కాదు విపరీతమైన విమర్శలు చూశానని అన్నారు.యానిమల్' విడుదలయ్యాక ఎన్నో విమర్శలు ఎదుర్కొన్నా. జోయాగా యాక్ట్ చేసినందుకు నన్ను చాలామంది తిట్టారు. సోషల్‌మీడియా వేదికగా పలువురు నెటిజన్లు అసభ్యంగా ట్రోల్ చేశారు. వాటిని ఎలా తట్టుకోవాలో అర్థం కాలేదు. అలాంటి విమర్శలు ఎదుర్కొంటానని ఎప్పుడూ అనుకోలేదు. ఎంతో బాధపడ్డా. మానసికంగా ఆవేదనకు గురయ్యా. దానినుంచి బయటకు రావడం కోసం మూడు రోజుల పాటు ఏడుస్తూనే ఉన్నా. దానివల్ల బాధ కాస్త తగ్గింది. మనసు శాంతించింది. ఆ సమయంలో నా సోదరి ఎంతో సపోర్ట్‌గా నిలిచింది. నువ్వు ఏం చేశావో నీకు తెలుసు. కాబట్టి ఇతరుల మాటలు పట్టించుకోకు అని ధైర్యం చెప్పిందని తెలిపారు. రణ్‌బీర్ కపూర్, రష్మిక జంటగా సందీప్‌రెడ్డి వంగా దర్శకత్వం వహించిన చిత్రం 'యానిమల్'. యాక్షన్ డ్రామా ఫిల్మ్‌గా ఇది తెరకెక్కింది. జోయాగా అలరించారు త్రిప్తి డిమ్రి. కథలో భాగంగా ఆమెపై కొన్ని ఇంటిమేట్ సీన్స్ చిత్రీకరించారు. ఆ సీన్స్‌పై పలువురు అభ్యంతరం వ్యక్తంచేసిన విషయం తెలిసిందే. ఈ సినిమా తర్వాత త్రిప్తికి దేశవ్యాప్తంగా అభిమానులు ఏర్పడ్డారు. 'నేషనల్ క్రష్' అని ట్యాగ్ ఇచ్చారు. అభిమానులు చూపిస్తోన్న ప్రేమపై గతంలో ఓ సందర్భంలో మాట్లాడారామె. 'బాలీవుడ్‌లో కెరీర్ మొదలుపెట్టి దాదాపు ఏడేళ్లు అయ్యింది. అందుకు సంతోషంగా ఉన్నా. గొప్ప నటీనటులు, దర్శకులతో వర్క్ చేస్తానని కెరీర్ ఆరంభంలో ఎప్పుడూ అనుకోలేదు. 'లైలా మజ్ను' తర్వాత నటనలో శిక్షణ తీసుకొన్నా. ప్రేక్షకులు నా నటనతో కనెక్ట్ అవుతున్నారని చెప్పారు.

# ఫీమేల్ లీడ్ రోల్‌గా సంయుక్త మూవీ



**- క్లాప్ కొట్టిన నటుడు దగ్గుబాటి రానా**

భీమ్లా నాయక్' సినిమాలో పవన్ కళ్యాణ్, నిత్యా మీనన్ ఒక జంటగా నటిస్తే.. మరో జంటగా రానా దగ్గుబాటి, సంయుక్త నటించారు. ఈ సినిమాలో నిత్యామీనన్ పాత్రకు ఎంత ప్రాముఖ్యత ఉంటుందో అంతే ప్రాముఖ్యత సంయుక్త పాత్రకు కూడా ఉంటుంది. ఆ పాత్రలు వారిద్దరికీ మంచి పేరునే తెచ్చిపెట్టాయి. ఇక ఇప్పటి వరకు హీరోల పక్కన నటిస్తూ సక్సెస్ అందుకుంటున్న సంయుక్త తొలిసారి ఫిమేల్ సెంట్రిక్ యాక్షన్ థ్రిల్లర్‌తో తన సత్తా చాటేందుకు సిద్ధమైంది. ఆమె ప్రధాన పాత్రలో నటించబోతున్న చిత్రం బుధవారం పూజా కార్యక్రమాలతో ప్రారంభమవగా.. ఈ సినిమాకు క్లాప్‌ను 'భీమ్లా నాయక్'లో తనకు భర్తగా నటించిన రానా దగ్గుబాటి కొట్టారు. ఈ సినిమా వరుస బ్లాక్‌బస్టర్స్ సినిమాలతో అలరిస్తున్న టాలీవుడ్ లక్కీ చార్మ్ సంయుక్త తొలిసారిగా ఫీమేల్ సెంట్రిక్ మూవీ చేస్తున్నారు. 'సామజవరగమన, ఊరు పేరు భైరవకోన' వంటి సెన్సేషనల్ హిట్ చిత్రాలను అందించిన సక్సెస్ ఫుల్ ప్రొడ్యూసర్ రాజేష్ దండా నిర్మించనున్న ఈ చిత్రానికి యోగేష్ కెఎంసి దర్శకుడు. మాగంటి పిక్చర్స్‌తో కలిసి హాస్య మూవీస్ ప్రొడక్షన్ నంబర్ 6గా తెరకెక్కనున్న ఈ చిత్రాన్ని సంయుక్తనే సమర్పిస్తోంది. బుధవారం రామానాయుడు స్టూడియోస్‌లో పలువురు ప్రత్యేక అతిథుల సమక్షంలో ఈ సినిమా పూజా కార్యక్రమాలతో గ్రాండ్‌గా ప్రారంభమైంది.

# వార్-2లో విలన్‌గా ఎన్టీఆర్




తారక్ లేటెస్ట్ ఫిల్మ్ 'దేవర' హిట్టవ్వడంతో ఆయన మరింత జోష్‌లో సినిమాలు చేస్తున్నారు. ప్రస్తుతం ఆయన ప్రశాంత్ నీల్ ఎన్‌టిఆర్31తో పాటు యశ్ రాజ్ ఫిల్మ్స్‌ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న వైఆర్‌ఎఫ్ స్పై యూనివర్స్ లోని వార్ 2 సినిమాలో పనిచేస్తున్నాడు. బాలీవుడ్ స్టార్ హీరో హృతిక్ రోషన్ హీరోగా తెరకెక్కుతున్న ఈ చిత్రంలో ఎన్టీయార్ విలన్‌గా నటిస్తున్నారు. ఈ సినిమాలో తారక్ –హృతిక్ రోషన్‌కు మధ్యలో భారీ యాక్షన్ ప్యాక్‌డ్ సీక్వెన్సెస్ ప్లాన్ చేస్తున్నారు. ఈ యాక్షన్ సీక్వెన్స్‌కి సంబంధించిన ఓ అప్డేట్ బయటకొచ్చింది.. స్పై యూనివర్స్‌లో భాగంగా నిర్మిస్తున్న ఈ ఫిల్మ్ షూటింగ్ శరవేగంగా కొనసాగుతోంది. ఇప్పటికే సినిమా మేజర్ పోర్షన్ షూటింగ్ పూర్తయింది. ఎన్టీయార్, హృతిక్ రోషన్ మధ్య జరగనున్న యాక్షన్ ప్యాక్‌డ్ క్లైమాక్స్ ఒక్కటి ఇంకా బాకీ ఉంది. దీంతో వచ్చే ఏడాది నవంబర్‌లో ఈ పార్ట్‌ని చిత్రీకరించడానికి సినీ యూనిట్ సిద్ధమైంది. ప్రత్యేకమైన డైట్‌ని పాటిస్తూ ఇద్దరు హీరోలు కండలు తిరిగిన శరీరాన్ని సిద్ధం చేసుకుంటున్నారు. అలాగే వీరిద్దరి మధ్య 'హ్యాండ్ టూ హ్యాండ్' ఫైట్ సీక్వెన్సెస్ కూడా ఉండనున్నాయట. ఆర్‌ఆర్‌ఆర్ సినిమా తర్వాత గ్లోబల్ స్టార్ అవతారమెత్తిన తారక్‌కి ఇది బాలీవుడ్ డెబ్యూ కావడం విశేషం. అసాధారణమైన యాక్టింగ్, పవర్ ఫుల్ డైలాగ్ డిక్షన్, స్టైలిష్ డ్యాన్సులతో సకలవల్లభుడి గా తెలుగు ప్రేక్షకులకు మాత్రమే పరిమితమైన తారక్ ని బాలీవుడ్ తొలిసారి విట్ నెస్ చేయబోతుంది. డైరెక్టర్ ఆయాన్ ముఖర్జీ ఎన్టీయార్‌ని ఎలా ఉపయోగించుకొన్నాడని సర్వత్రా ఆసక్తి నెలకొంది. వైఆర్‌ఎఫ్ స్పై యూనివర్స్‌లో భాగంగా దర్శక నిర్మాత ఆదిత్యా చోప్రా ఇప్పటికే ఏక్తా టైగర్, టైగర్ జిందా హై, వార్, పఠాన్ సినిమాలని ఇన్‌క్లూడ్ చేశాడు. ఫ్యూచర్‌లో టైగర్ 3, ఆల్ఫా, పఠాన్ 2, టైగర్ వర్సెస్ పఠాన్ చిత్రాలను ప్లాన్ చేస్తున్నాడు.




# జనక అయితే గనక రిలీజ్ ట్రైలర్ విడుదల

టాలీవుడ్ కుర్ర హీరో సుహాస్ ఫుల్ ఫామ్‌లో దూసుకు పోతున్నాడు. ఈ ఏడాది ఇప్పటికే అంబాజీపేట మ్యారేజ్ బ్యాండ్, ప్రసన్న వదనం, శ్రీరంగ నీతులు, గొర్రె పురాణం అంటూ ప్రేక్షకుల ముందుకు వచ్చి విజయాలను అందుకున్న ఈ యువ నటుడు ఇప్పుడు మళ్లీ ఒక కొత్త స్టోరీతో ప్రేక్షకుల ముందుకు వస్తున్నాడు. సుహాస్ కథానాయకుడిగా రూపొందుతోన్న తాజా చిత్రం 'జనక అయితే గనక' సినిమాకు సందీప్‌రెడ్డి బండ్ల దర్శకత్వం వహిస్తుండగా.. బలగం, లవ్‌మీ వంటి విభిన్న తరహా సినిమాల తర్వాత దిల్‌రాజు ప్రొడక్షన్స్ పతాకంపై హర్షిత్‌రెడ్డి, హన్షిత నిర్మిస్తున్నారు. ఈ సినిమా దసరా కానుకగా అక్టోబర్ 12న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సందర్భంగా రిలీజ్ ట్రైలర్‌ను మేకర్స్ విడుదల చేశారు. ఈ ట్రైలర్ చూస్తే.. ఎల్‌కేజీ, యూకేజీలకే లక్షలు వసూలు చేస్తున్న ఈ కాలంలో ఒక మిడిల్ క్లాస్ యువకుడు(సుహాస్) తనకు పిల్లలు పుడితే వారిని ఎలా పెంచాలి, ఎలా చదివించాలి అనే కాన్సెప్ట్‌తో ఈ సినిమా రాబోతుంది. ఈ కాలంలో పిల్లలను పెంచడం కష్టమని పిల్లలు వద్దనుకుంటున్నా సుహాస్‌కు సడన్‌గా తన భర్య గర్భవతి అంటూ షాక్ ఇస్తుంది. అయితే తాను వాడిన కండోమ్ వలనే ఇలా అయ్యిందంటూ నాసిరకం కండోమ్‌లను సప్లయ్ చేస్తున్న కంపెనీపై కేసు పెడతాడు. అయితే ఈ కేసు సుహాస్ జీవితంలో ఎలాంటి మలుపు తీసుకుంది. చివరకు తాను కండోమ్ కంపెనీపై పెట్టిన కేసు గెలిచాడా అనేది తెలియాలంటే సినిమా చూడాల్సిందే. ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌గా రాబోతున్న ఈ సినిమాలో సుహాస్‌తో పాటు, సంగీత్, వెన్నెల కిషోర్, రాజేంద్ర ప్రసాద్ తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు.

# ఇండియన్ 2 ఎఫెక్ట్.. నెట్టింట టాక్ ఆఫ్ ది టౌన్‌గా మణికొండ డీఈఈ లంచావతారం



అవినీతి, లంచం అంశాల నేపథ్యంలో శంకర్ తెరకెక్కించిన భారతీయుడు సినిమా బాక్సాఫీస్‌ను ఏ స్థాయిలో షేక్ చేసిందో ప్రత్యేకించి చెప్పనవసరం లేదు. కమల్ హాసన్ టైటిల్ రోల్ పోషించిన ఈ చిత్రం దశాబ్దాల కిందే లంచం భూతం సమాజాన్ని ఎలా పట్టి పీడస్తుందో కండ్లకు కట్టినట్టు చూపించింది. మళ్లీ లాంగ్ గ్యాప్ తర్వాత దీనికి కొనసాగింపుగా ఇండియన్ 2 కూడా వచ్చింది.సినిమా సక్సెస్, ఫెయిల్యూర్స్ మాట అటుంచితే అవినీతికి పాల్పడిన కుబేరులకు శిక్ష పడాల్సిందేనన్న కాన్సెప్ట్ ప్రశంసించదగినదే. కొన్ని సార్లు జనాలు సినిమాలను స్పూర్తిగా తీసుకునే సంఘటనలు చూస్తుంటాం. హైదరాబాద్‌లోని మణికొండ మున్సిపాలిటీ డీఈఈ లంచావతరాన్ని భర్తే స్వయంగా బయటపెట్టిన విషయం తెలిసిందే. సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా నిలుస్తోంది.డీఈఈగా పనిచేస్తున్న తన భార్య లంచాలకు మరిగి రోజూ లక్షల రూపాయలను ఇంటికి తీసుకొస్తుండటం తట్టుకోలేని భర్త.. అవినీతి సంపాదనను మానుకోవాలని తన భార్యకు సూచించాడు. అయినప్పటికీ వినిపించుకోకపోవడంతో ఆమె అవినీతిని బయటపెట్టాడు. తన భార్య అక్రమ సంపాదనకు సాక్ష్యాలివే అంటూ ఇంట్లో దాచిపెట్టిన డబ్బుల కట్టల వీడియోను తీసి బయటకు రిలీజ్ చేశాడు. ఇప్పుడీ వీడియోను నెట్టింట షేర్ చేస్తూ ఇండియన్ 2 ఎఫెక్ట్ అంటూ కామెంట్స్ పెడుతున్నారు నెటిజన్లు.

# త్వరలోనే బాహుబలి పెళ్లి...!



బాహుబలి ఫ్రాంఛైజీతో గ్లోబల్ స్టార్‌గా మారిన ప్రభాస్ ప్రస్తుతం బ్యాక్ టు బ్యాక్ సినిమాలతో అభిమానులను ఎంటర్‌టైన్ చేసే పనిలో ఫుల్ బిజీగా ఉన్నాడని తెలిసిందే. టాలీవుడ్ మోస్ట్ ఎలిజిబుల్ బ్యాచ్‌లర్ ఎవరంటే ఒక్క క్షణం కూడా ఆలోచించకుండా ప్రభాస్ పేరు చెప్పేస్తారు. ఇంతకీ స్టార్ యాక్టర్ ఎప్పుడు పెండ్లి పీటలెక్కబోతున్నాడన్నది మాత్రం ప్రశ్నగానే మిగిలిపోతుంది. త్వరలోనే వెడ్డింగ్ అంటూ నెట్టింట వార్తలు హల్ చల్ చేస్తున్నా.. దీనిపై అధికారికంగా క్లారిటీ రావడం లేదు. అయితే తమ ఫేవరేట్ హీరో ఎప్పుడు ఓ ఇంటివాడు కాబోతున్నాడన్న దానిపై ఆసక్తికర వార్త తెరపైకి వచ్చింది. ప్రభాస్ పెద్దమ్మ శ్యామలాదేవి ఇటీవలే విజయవాడలోని కనకదుర్గ ఆలయాన్ని సందర్శించింది. ఈ సందర్భంగా ఆమె మీడియాతో చిట్ చాట్ చేస్తూ.. పెండ్లిపై నెలకొన్న ట్విస్ట్‌కు ఫుల్ స్టాప్ పెట్టేసింది. అభిమా నులు ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్ను ప్రభాస్ వెడ్డింగ్ అనౌన్స్‌మెంట్ త్వరలోనే ఉంటుంని చెప్పింది శ్యామలా దేవి. అయితే ఇంతకీ ఎవరా అమ్మాయనేది మాత్రం చెప్పలేదు. ప్రభాస్ ప్రస్తుతం కల్కి 2898 ఏడీ సీక్వెల్, సలార్ 2, రాజా సాబ్ సినిమాలతో బిజీగా ఉన్నాడు. ఇవే కాకుండా స్పిరిట్, కన్నప్ప, ఫౌజీ చిత్రాలు కూడా ప్రభాస్ ఖాతాలో ఉన్నాయి. మరి ప్రభాస్ నుంచి పెండ్లి ప్రకటన ఎప్పుడుంటుందనేది సర్వత్రా ఆసక్తిగా మారింది.